తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 288 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 30 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## 20 లక్షల ఎకరాల వ్యవసాయేతర భూములకు
# రైతుబంధు

ఏటా 3 వేల కోట్లపైనే సొమ్ము పక్కదారి

గత సర్కారులో క్రాప్ బుకింగ్ చేయని వైనం

పాస్ పుస్తకాల ఆధారంగానే ఆనాడు రైతుబంధు

పరిశీలించకుండానే నిధులు జమ

2018 నుంచి 2024 జనవరి 26వ వరకు రైతుబంధు కింద రూ.76,191 కోట్లు జమ


ఇండ్లు, ప్లాట్లు, రోడ్లు, లేఅవుట్ల ఖాతాల్లోకి ..? 2 లో..



వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం : మంత్రి పొంగులేటి

2లో



భారత పార్లమెంట్‌కు ఇవే చివరి ఎన్నికలు

పుతిన్ లాగే దేశానికి జీవితకాలం ప్రధానిగా మోడీ : సంచలన వ్యాఖ్యలు చేసిన ఖర్గే


2లో



కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ట్రాంగ్ కామెంట్స్

భాష మార్చుకో అంటూ కేటీఆర్‌కు తీవ్ర స్థాయిలో ఫైర్

2లో



నేత కార్మికులకి 365 రోజులు పని కల్పించే జీఓ తెస్తాం


వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ

2లో

# రాజ్యసభ ఎన్నికలకు విడుదలైన షెడ్యూల్

## 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు జరగనున్న ఎన్నికలు

ఫిబ్రవరి 8న నోటిఫికేషన్, ఫిబ్రవరి 27న పోలింగ్.. తెలంగాణలో నెలకొన్న ఉత్కంఠ




2లో..



## మెడికల్ కాలేజీ ఉన్నచోట నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు

కామన్ పాలసీ కోసం అధికారులకు సీఎం ఆదేశాలు జారీ

ఉస్మానియా నిమ్స్ ఆస్పత్రులపై తగ్గనున్న భారం

వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సంబంధిత శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సిఎస్ శాంతి కుమారి

మిగతా 2 లో

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను చీల్చి చెండాడుతాం : కేటీఆర్

బలమైన ప్రతిపక్షంగా ప్రజల తరపున ప్రశ్నిస్తాం.. పోరాడుతాం

మార్పు కావాలి అనోళ్లు ఇప్పుడు నెత్తినోరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను చీల్చి చెండాడుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. సోమవారం చేవెళ్లలో పర్యటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దు, కారు సర్వీసింగ్‌కు పోయింది మళ్లీ వంద స్పీడుతో

మిగతా 2 లో

## కేటీఆర్, హరీష్ రావుల వ్యాఖ్యలు అహంకారానికి పరాకాష్ట: మల్లు రవి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ



మిగతా 2 లో

# రైతుబంధు.. 20 లక్షల ఎకరాల వ్యవసాయేతర భూములకు!

తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ఆ భూముల్లో సాగు చేయరు.. పంటలు పండవు.. వాటికి రైతులు యజమానులు కారు! కానీ ప్రతి ఏటా ఆ భూములకు మాత్రం రైతుబంధు పథకం అమలవుతున్నది. ఇలా వందెకరాలో, వేయి ఎకరాలో కాదు.. ఏకంగా 20 లక్షల ఎకరాలపై చిలుకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు కింద ప్రతి ఏటా రూ.3 వేల కోట్ల సొమ్ము జమవుతున్నదని అత్యంత విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తాము క్రాప్ బుకింగ్ చేయడం లేదని, రెవెన్యూ శాఖ ఇచ్చే పట్టాదార్ పాస్ పుస్తకాల ఆధారంగానే రైతుబంధు ఇస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు ధరణి కమిటీకి తెలిపారని సమాచారం. అనేకచోట్ల ఇండ్లు, ప్లాట్లు, రోడ్లు, కాలువలు, గుట్టలు, పడావు భూములకు పట్టాలున్నాయి. వీటిని పరిశీలించకుండా రైతుబంధు మంజూరు చేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 2018 నుంచి 2024 జనవరి 26వ తేదీ వరకు రైతుబంధు కింద రైతులకు రూ.76,191 కోట్లు ఇచ్చారు. ఇందులో ఏటా రూ.3 వేల చొప్పున 5 ఏళ్లుగా దాదాపు 15 వేల కోట్ల వరకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు డబ్బులు వెళ్లాయని చర్చ జరుగుతోంది.




**సాగుభూములపై లెక్క ఉన్నదా?**

రాష్ట్రంలో మొత్తం భూములు 2,76,95,571 ఎకరాలు. ఇందులో పట్టణాలు, గ్రామాలలో కలిపి ఇండ్లు, ప్లాట్ల కింద 9 లక్షల ఎకరాలు, పరిశ్రమల కింద 2 లక్షల ఎకరాలు, అటవీ భూములుగా 64 లక్షల ఎకరాలు, చెరువులు, రిజర్వాయర్లు 17.5 లక్షల ఎకరాలు, నిరుపయోగమైన భూములు 15 లక్షల ఎకరాలు ఉన్నాయని ఒక అంచనా. అయితే వ్యవసాయ భూములు మాత్రం 1.52 కోట్ల ఎకరాలున్నట్లు తెలంగాణ ప్రభుత్వం చెపుతున్నది. కోటిన్నర వ్యవసాయ భూములుగా గత ప్రభుత్వం చెపుతున్న లెక్కల్లో వాస్తవంగా సాగు అవుతున్నది ఎన్ని ఎకరాలో ఎక్కడా స్పష్టత లేదని అధికారులు చెబుతున్నారు.

**సాగు లెక్కలు తీసే వారేరి?**

ప్రభుత్వాలు ప్రతి ఏటా సాగు ఎన్యూమరేషన్ చేయాలి. వానకాలం, యాసంగి సీజన్‌లలో రైతులు పంటలు ఏమేం పండించారు? ఏ పంట ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? ఇలా పంటలవారీగా, సర్వే నంబర్లవారీగా, భూ యజమానులవారీగా లెక్కలు తీసి, రాష్ట్రంలో ఎన్ని ఎకరాలు సాగు చేశారో వెల్లడించేవారు. కానీ గత బీఆరెస్ ప్రభుత్వం రైతుబంధు స్కీమ్ మొదలు పెట్టిన ఏడాది నుంచి అనూహ్యంగా పంటల లెక్కలు ఎన్యూమరేట్ చేయడాన్ని వదిలేసిందనే మాట వినిపిస్తున్నది. ఈ స్కీమ్ మొదలు పెట్టిన ఏడాది.. గ్రామం మొత్తం ఒక యూనిట్‌గా తీసుకొని అంచనాలు వేశారని, ఆ తరువాత ఏడాది ఒకరిద్దరు రైతులను అడిగి లెక్కలు వేశారని, మరోసారి సర్వే నంబర్ వారీగా వేశారని తెలుస్తున్నది. అదికూడా సరిగ్గా పరిశీలన చేయకుండా రైతులను అడిగి లెక్కలు రాసుకున్నట్లు సమాచారం. అయితే ఏ విధంగా సాగు లెక్కలు తీస్తున్నారని ధరణి కమిటీ సభ్యులు అడిగితే రెవెన్యూ శాఖ ఇచ్చే భూ యజమానుల లెక్కల ఆధారంగానే రైతుబంధు వేస్తున్నామని చెప్పడం గమనార్హం. పంటల వివరాలు తీయడం కోసం 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ అధికారిని నియమించామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకొన్నది. కానీ ఈ వ్యవసాయ అధికారులు ఏ లెక్కలు తీశారు? ఏ పంటలు వేయమని సలహాలు ఇచ్చారోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కాస్తు కాలాన్ని ఎత్తేసి..**

పంట లెక్కలు తీయని సర్కారు.. ఎవరు ఏ భూమిని సాగు చేస్తున్నారనే లెక్కలు కూడా లేకుండా చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖకు గ్రామస్థాయిలోని రెవెన్యూ అధికారులు ప్రతి ఏటా పహాణీ రాసేవారు. ఇందులో భూ యజమాని ఎవరు? ఆ భూమి ఎవరు కాస్తు చేస్తున్నారనే లెక్కలు ఉండేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం ధరణి చట్టం తీసుకొచ్చి, కాస్తు కాలం ఎత్తి వేసింది. గ్రామస్థాయిలో పని చేసే వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. దీంతో గ్రామస్థాయిలో భూముల పర్యవేక్షణ లేకుండా పోయింది. ఫలితంగా ఏ రైతు ఏ భూమిని సాగు చేస్తున్నారో తెలియజేసే లెక్కలే లేవు. పాస్ పుస్తకంలో ఎన్ని ఎకరాల భూమి ఉంటే అంతవరకు సాగు అవుతున్న భూమి కింద లెక్క గట్టి రైతుబంధు ఇస్తున్నారు.

**రోడ్లు, గుట్టలకూ పాస్ పుస్తకాలు!**

అనేక ప్లాట్లు, లేఅవుట్లు, ఇండ్లు, రోడ్లు, కాలువలు, గుట్టలకు కూడా పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చారని తెలుస్తున్నది. వీటన్నింటినీ సాగు భూముల కింద లెక్క వేసి రాష్ట్రంలో వ్యవసాయ భూములు 2018లో 1.30 కోట్ల ఎకరాల నుంచి 2024 నాటికి 1.52 కోట్ల ఎకరాలకు పెరిగినట్లు చూపించారని సమాచారం. ఇలా పెరిగిన వ్యవసాయ భూమినంతటినీ కాళేశ్వరం కింద సాగైన భూములుగా చెప్పుకొన్నారని, కానీ.. నిజంగా సాగు భూమి పెరిగిందా? అన్న లెక్కలు మాత్రం తీయలేదని తెలుస్తున్నది.

**ఇండ్లు కట్టుకుని ఉంటున్న భూములకూ రైతుబంధు**

సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సరిహద్దుల్లోని ఇబ్రహీంపూర్, బిల్కల్ రెవెన్యూ గ్రామాలకు చెందిన 65 ఎకరాల భూమిలో అపెక్స్ రిసార్ట్స్ పేరుతో లే అవుట్ వేసుకొని, ఇండ్లు కట్టుకొని అక్కడ ప్రజలు నివసిస్తున్నారు. ఈ భూమిని విక్రయించినవారికి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చిన సర్కారు.. ప్రతి ఏటా రైతుబంధు ఇస్తోంది. దీనిపై అపెక్స్ రిసార్ట్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో ప్లాట్ ఓనర్స్ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై న్యాయస్థానం గత ఏడాది ప్రభుత్వంపై సీరియస్ అయింది కూడా. మరోవైపు రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో 200 ఎకరాల హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి భూములకు కూడా రైతుబంధు ఇస్తున్న విషయం ఇటీవల వెలుగు చూసింది.

**డీటీసీపీ అనుమతులు లేకుండానే అనేక వెంచర్లు**

రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా పెరుగుతున్నది. అనేక వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారుతున్నాయి. హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల వరకు వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. అనేక వెంచర్లకు డీటీసీపీ అనుమతులు లేవని తెలుస్తున్నది. ఇవన్నీ రికార్డుల్లో ఇంకా వ్యవసాయ భూములుగానే ఉన్నాయని చెబుతున్నారు. భూములు చేతులు మారిన తరువాత కూడా రికార్డుల్లో వ్యవసాయ భూములుగానే ఉండటంతో రైతుబంధు అందుతోంది. ఇవికాకుండా వేల ఎకరాల గుట్టలు కూడా పట్టా భూములుగా రైతుల పేరుతో ఉన్నాయి. రైతులు ఈ భూములను పశువుల మేతకు వినియోగిస్తారు. ఇలాంటి భూములు కూడా పంట భూములుగా గుర్తించి రైతుబంధు ఇస్తున్నారని తెలుస్తున్నది. వాస్తవంగా పంటల ఎన్యూమరేషన్ కమతాలవారీగా చేపడితేనే ఏ భూమిలో ఎన్ని ఎకరాలు సాగు అవుతుందో స్పష్టత వస్తుందని ఈ రంగంలో నిపుణులు చెబుతున్నారు. పంటల ఎన్యూమరేషన్ లేదు.. పహాణీలో కాస్తు కాలం లేదు.. దీంతో ఏ భూమిని ఏ రైతు ఎన్ని ఎకరాలుసాగు చేస్తున్నారో తెలియడం లేదని పేర్కొంటున్నారు. ఇలా సరైన లెక్కలు తీయకపోవడం వల్లనే దాదాపు 20 లక్షల ఎకరాల పైచిలుకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు వెళుతున్నదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## మెడికల్ కాలేజీ ఉన్నచోట నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఉన్న ప్రతి చోటా నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోడంగల్ లో మెడికల్ నర్సింగ్ కాలేజీలో ఏర్పాటును పరిశీలించాలని అధికారులకు సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా చూడాలని కోరారు. ఏం సు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం వరంగల్ నల్లగొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఉస్మానియా నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఏం సునో సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో వచ్చే సమస్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హైకోర్టులో బెంచ్ పైకి ఉస్మానియా హెరిటేజ్ భవనం ఇష్యూ రానుందని కోర్టు డైరెక్షన్స్ ఆధారంగా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుందామని తెలిపారు. ఏరియాల వారీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొన్నింటిని గుర్తించి వాటికి సీఎం ఎల్ఓసి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## రాజ్యసభ ఎన్నికలకు విడుదలైన షెడ్యూల్

తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండగా ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. తెలంగాణలో 3, ఆంధ్రప్రదేశ్‌లో 3 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ నుంచి వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ కుమార్‌ల పదవీకాలం ముగియనుంది. ఇక ఏపీలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏపీలో దాదాపు 3 స్థానాలు వైసీపీకే దక్కే అవకాశాలుండగా తెలంగాణలో ఎవరికీ దక్కుతాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇందులో భాగంగానే తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాలం వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వరుస సమావేశాలు ఈ కోవలోకే వస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా బిహార్, మహారాష్ట్రలో ఆరేసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బెంగాల్, మధ్యప్రదేశ్‌లో ఐదేసి స్థానాలు ఖాళీ కానున్నాయి.

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను చీల్చి చెండాడుతాం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

దూసుకొస్తుందని తెలిపారు. బలమైన ప్రతిపక్షంగా ఉన్నామని ప్రజల తరపున ప్రశ్నిస్తాం పోరాడుతామని అన్నారు. గత పదేళ్లల్లో మన మధ్య సమన్వయం లోపించిందన్నది వాస్తవం. ఇప్పుడు అలా జరగకుండా చూస్తామని అన్నారు. 119 సీట్లలో 39 సీట్లు బలవంతమైన ప్రతిపక్షంగా ఉన్నామని తెలిపారు. 14 సీట్లు ఐదు వేల ఓట్లతో ఓటమి పాలైనం, అందులో సగం గెలిచినా హంగ్ వచ్చేదన్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదన్న కేసీఆర్ మాటలు ఈ సర్కార్ నిజం చేస్తోందన్నారు. మార్పు కావాలి అనోళ్లు ఇప్పుడు నెత్తినోరు కొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటి వరకు రైతు బంధు పైసలు పడలే కేసీఆర్ ప్రభుత్వంలో వారం రోజుల్లో రైతు బంధు పడేదన్నారు. కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన రెండు లక్షల రుణమాఫీ ఏమైంది. లక్షా రూపాయలు తులం బంగారం ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేక పోతున్నారని అన్నారు. హామీలపై ప్రశ్నిస్తుంటే కేసీఆర్ అప్పుల పాలు చేశారని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్‌ను బట్టలిప్పి చేవెళ్ల చౌరస్తాలో నిలబెడతామని హెచ్చరించారు. కార్యకర్తలకు అండగా ఉంటం, భయపడవద్దని చెప్పారు. కనీసం మంత్రిగా పని చేయని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే పాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. 50 రోజుల్లోనే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని రానున్న రోజుల్లో ఇంకా చాలా చూస్తామన్నారు. ఇచ్చిన హామీలపై ప్రజలను చైతన్య వంతులను చేస్తే తనపై మాటల దాడి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు అమల్లోకి తీసుకురావలని కోరారు. శ్రీరాముడి పేరిట ప్రధాని మోదీ అక్షింతలు పంచి సెంటిమెంట్ రగిలించి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం పప్పు, ఉప్పు, పెట్రోల్, డిజీల్ ధరలు పెంచిందని మండిపడ్డారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలే, పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలని కోరారు. వరుసగా ఎన్నికలొస్తున్నాయి అందరూ అప్రమత్తంగా ఉండాలని కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక వాఖ్యలు



తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను లేదా ప్రత్యామ్నాయం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తున్నది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో జరిగిన డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రతి గ్రామంలో రెవెన్యూ వ్యవస్థకు సంబంధించిన ఒక వ్యక్తి ఉండేలా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామస్థాయి నుంచి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. అయితే మొన్నటివరకు ఉన్న విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పోస్టులను యథావిధిగా ప్రవేశపెడతారా లేక రెండు రకాల పోస్టులను కలిపి ఒకే పోస్టుగా సర్దుబాటు చేసి విలేజ్ రెవెన్యూ సెక్రటరీ వ్యవస్థను తీసుకువస్తారా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. మొన్నటి వరకు వీఆర్ఓ హోదాలో పని చేసిన దాదాపు 5,500 మంది ఉద్యోగులతో పాటు 22 వేల 500 మంది వీఆర్ఏ లను సైతం ఇతర శాఖలకు బదిలీ చేశారు. వారందరినీ వెనక్కి పిలుస్తారా లేదా ఆప్షన్ అడిగిన తర్వాత పాత పోస్టులో నియమిస్తారా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామ స్థాయిలో వీఆర్వోలు, వీఆర్ఏల అవినీతి భారీగా ఉందన్న కారణంతో 2020లో ఆ వ్యవస్థను కేసీఆర్ సర్కార్ రద్దు చేసింది. అయితే ఎన్నికల ప్రచారం వీఆర్వో, వీఆర్ఏ లను తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

## భారత పార్లమెంట్‌కు ఇవే చివరి ఎన్నికలు

తీన్మార్ వెబ్ డెస్క్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి సంచలన వ్యాఖలు చేశారు. భారత పార్లమెంట్‌కు ఇవే చివరి ఎన్నికలు అని పుతిన్ లాగే మోడీ కూడా దేశానికి జీవితకాలం ప్రధానిగా ఉంటాడని ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే దేశంలో నియంతృత్వం వస్తుందని ఆయన అన్నారు. అలా కాకుండా రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ గెలిస్తే ప్రధాని నరేంద్ర మోడీ నియంతృత్వాన్ని అరికడతామని ఆయను అన్నారు. ఇందుకు ప్రజలు ఇండియా కూటమి కి మద్దతుగా నిలవాలని మల్లికార్జున ఖర్గే ప్రజలను కోరారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత దేశాన్ని ఏకం చేయడానికి రాహుల్ జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారు. కాని బీజేపీ నాయకులు మాత్రం నఫ్రత్‌కీ దుకాన్ కు తెరతీశాయని విమర్శించారు. అలాగే ప్రతిపక్ష నాయకులకు ప్రతి ఒక్కరికి బీజేపీ ప్రభుత్వం ఈడీ అధికారులతో కలిసి నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన మరోసారి గుర్తు చేశారు. అలాగే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను ఎలా ఎదుర్కోవాలనే విషయాలపై కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

## కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ట్రాంగ్ కామెంట్స్

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ మీ భాష మార్చుకోండి. రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలు గోటికి కూడా సరిపోడు అంటావా కాలి గోటికి సరిపోనివాడే మిమ్మల్ని ఫామ్ హౌస్ లో పెట్టాడా అని తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన మూడో రోజే మూసీ ప్రక్షాళన గురించి మాట్లాడారు కానీ మీరు ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. కాలి గోటికి సరిపోని రేవంత్ రెడ్డి మిమ్మల్ని తొక్కితే 50వేల ఓట్లతో ఒక్కొక్కరు ఓడిపోయారు. కాంగ్రెస్ చేసేదే చెప్తది.. మీలాగా పూటకో మాట చెప్పదు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పీటీసీ నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్సీగా గెలిచి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి అయ్యారు. కొండమడుగులో కాలుష్య పరిశ్రమలు తీసివేసి రెసిడెన్షియల్ జోన్ గా మారుస్తాం. కేసీఆర్ యాదాద్రి నుంచి ఫామ్ హౌస్ కు పోతుంటే వాసాలమర్రిలో రోడ్డుకు స్మశానవాటిక అడ్డంగా ఉందని గ్రామాన్ని దత్తత తీసుకొని వదిలేశాడని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్‌రెడ్డి సరిపోడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడం చేతకావడం లేదంటూ ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

## నేత కార్మికులకి 365 రోజులు పని కల్పించే జీఓ తెస్తాం

రాజన్న సిరిసిల్ల, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఒక శుభ వార్తని చెప్పారు. నేత కార్మికులకి 365 రోజులు పని కల్పించే విధంగా జీఓ ని తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్లని డెవలప్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. బతుకమ్మ చీరలకి ఆర్డర్ ఇవ్వాలని మంత్ర తుమ్మల ఆదేశాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నేత కార్మికులకి అండగా ఉంటామని హామీని ఇచ్చారు నేత కార్మికులకి 365 రోజులు కూడా పని కల్పించే విధంగా జీఓని తీసుకొస్తామని ఆయన చెప్పారు. 10 ఏళ్లు అధికారం లో ఉన్న మీరు జ్యోతిరావు పూలేని గుర్తు చేశారా అని అడిగారు అలానే వెయ్యి ఎలుకలని తిని కూడా తీర్థయాత్ర చేసినట్లుగా ఉంది కేటీఆర్ మాట్లాడిన తీరు అని మండిపడ్డారు.

## కేటీఆర్, హరీష్ రావుల వాఖ్యలు అహంకారానికి పరాకాష్ట: మల్లు రవి

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ కాలి గోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోరని అంటూ కేటీఆర్ మాట్లాడిన మాటలు ఆయన అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. ప్రజలు తీర్పు ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి రాష్ట్రంలో విప్లవాత్మక పాలన చేస్తున్నారని అన్నారు. ప్రజా రంజకంగా, ప్రజా పాలన చేస్తూ ప్రజల మనసులలో స్థానం సంపాదించారన్నారు. ప్రజాభిమానంతో సీఎంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల కేటీఆర్ ఇలా అనుచితంగా మాట్లాడ్డం ప్రజలను అవమానించడమే అవుతుందని మల్లు రవి అన్నారు. ఇలా నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజలు తిరగబడుతారన్నారు. హరీష్ రావు ముఖ్యమంత్రికి హుందాతనం లేదని అనడం ఆయన అహంకారానికి పరాకాష్ట అన్నారు. ప్రజలకు మరింత చేరువుగా ఉంటూ ప్రజా పాలన చేస్తూ హుందాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డిని ఇలా అనడం పద్ధతి కాదని, కేటీఆర్, హరీష్ రావు వారి పద్ధతి మార్చుకోవాలని మల్లు రవి హితవుపలికారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# జననాయక్

'నీ చుట్టూ సమాజం పూర్తిగా కలుషితం అయినపుడు, భావ దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నపుడు కూడా స్పందించకపోతే నువ్వు సామాజిక ద్రోహివే' అంబేడ్కర్ మాటలు సామాజిక బాధ్యత గల ప్రతి పౌరుడినీ హెచ్చరిస్తూ ఉంటాయి. అజ్ఞానం, ఆకలి, అనారోగ్యం, సామాజిక అణచివేతలతో కునారిల్లుతున్న కాలంలో బీహార్ ప్రజల్ని ప్రభావితం చేసిన కర్పూరీ ఠాకూర్ భారతీయ సామాజిక నిర్మాత. బహుజన వర్గాలకు తిరుగులేని నేత. బీహార్ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్, రాం విలాస్ పాశ్వాన్‌ల రాజకీయ గురువు. రాం మనోహర లోహియా, జయ ప్రకాష్ నారాయణల రాజకీయ వారసుడు. నీతిమంతమైన పాలన నిజాయితీతో కూడిన సేవ అందించిన దార్శనికుడు. బీహర్‌లోని సమస్తిపూర్ జిల్లాలో పితౌజియా గ్రామంలో కర్పూరీ ఠాకూర్ 1924 జనవరి 24 జన్మించారు. తండ్రి గోకుల్ ఠాకూర్ క్షౌర వృత్తిదారుడు. తల్లి రాం దులారి. నిరుపేద కుటుంబం. తన 15వ ఏట విద్యార్థిగా ఉండి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రసంగించి, అరెస్టయి రూ. 50 జరిమానా చెల్లించి ఒక రోజు జైలు జీవితం గడిపి చిన్ననాటి నుండి ధైర్యంగల చైతన్యవంతుడని నిరూపించుకున్నారు. ఉపాధ్యాయుడుగా ఉద్యోగం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యమాలు చేసి గుర్తింపు పొందారు. తన కోసం, తన కుటుంబం కోసం జీవించడం అనే సాధారణ మధ్యతరగతి భావజాలం నుంచి బయటకు వచ్చి ప్రపంచంలోని అనేక సమస్యల మూలసూత్రాలను పరిశీలించారు. చరిత్ర, సమాజశాస్త్రం, రాజనీతి శాస్త్రాలు అధ్యయనం చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ భావాలపట్ల ప్రేరణ పొంది క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని 24 నెలలు జైలులో ఉన్నారు. 1975లో ప్రధాని ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించ డంతో అజ్ఞాతంలో ఉండి ఉద్యమం చేశారు. 1952లో శాసనసభ లో ప్రవేశించి శాసన సభ్యుడుగా, మంత్రిగా, ఉపముఖ్య మంత్రిగా, రెండు సార్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడుగా, తన జీవిత కాలంలో ఓటమి ఎరుగని ప్రజా నాయకుడుగా సేవలందించారు. ప్రధాని నెహ్రూ ప్రతిపాదించిన అభివృద్ధి నమూనాను ముందు నుంచి వ్యతిరేకించిన ఠాకూర్, భారత సమాజానికి సోషలిస్టు సిద్ధాంతమే సరియైనదని నమ్మారు. అదనపు సంపద పోగుపడిన సంపన్నుల నుండి పేదలకు సంపద, భూమి పంపిణీ జరిగే వరకు దేశానికి విముక్తి లేదని గుర్తించారు. అలాగే అంబేద్కర్ ప్రతిపాదించిన 'కుల నిర్మూలన' ఈ దేశానికి అత్యవసరమని భావించి పైరెండు లక్ష్యాల సాధనకోసం జీవితాంతం పోరాడిన నాయకుడు. రెండోసారి ముఖ్యమంత్రిగా దేశంలోనే మొదటి సారి బీహార్‌లో బిసిలకు, మహిళలకు విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించి చరిత్ర సృష్టించారు. ఇది రాష్ట్ర రాజకీయాలనే కాకుండా భారత సమాజాన్ని ప్రభావితం చేసింది. సాధారణంగా అగ్రవర్ణాలు దోపిడీ వర్గాలు గాను, బహుజనులు దోపిడీకిగురైన వర్గాలుగాను భావిస్తూ ఉంటారు. నిజానికి బహుజనుల్లో సైతం దోపిడీకి గురికావడంలో తీవ్రమైన అంతరాలున్నాయి. షెడ్యూల్డ్ తెగల్లో సైతం ఒకటి రెండు కులాలు మాత్రమే అభివృద్ధి చెంది మిగిలినవి విస్మరించబడుతున్నాయని గణాంకాలు ఆధారంగా, అస్తిత్వ ఉద్యమాలు ఏర్పడుతున్నాయి. 1978లోనే కర్పూరీ ఠాకూర్ ఈ వైరుధ్యం గుర్తించి బిసి రిజర్వేషన్లుతో పాటు ఎంబిసిలకు ప్రత్యేక కోటా కల్పించడంతో జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది. ఎంబిసిలకు ప్రత్యేక కోటా నాటి బిసి నేతలు కూడా వ్యతిరేకించినా ఎంబిసి కోటా ఉండాలని శాసనం చేశాడు. 'కర్పూరీ ఠాకూర్ ఫార్ములా' గా ఇది ప్రసిద్ధమై, తదుపరి కాలంలో మండల్ రిజర్వేషన్ల విధానానికి ప్రేరణనిచ్చింది. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ కూడా బీహార్ మాజీ ముఖ్యమంత్రి అని మరువరాదు. ఈ విధాన నిర్ణయం వల్లనే తరువాత కాలంలో వివిధ రాష్ట్రాలలో బిసి వర్గీకరణకు దారి తీసింది. మన రాష్ట్రంలో కూడా బిసిలను ఎబిసిడిఇ అనే ఐదు ఉప వర్గాలుగా విభజించి అమలు చేస్తున్నారు. జాతీయ స్థాయిలో బిసి ఉపవర్గీకరణ కోసం సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటయింది. దేశంలోనే తొలిసారిగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని తట్టుకోలేక అగ్రవర్ణాలవారు దళిత బహుజన వర్గాలపై దాడులు చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించారు. తాను సంకల్పించిన బిసి రిజర్వేషన్ల విధానాన్ని రద్దు చేయడానికి అంగీకరించని ఠాకూర్ ముఖ్యమంత్రి పదవి వదులు కున్నారు. ఉచిత ప్రభుత్వ విద్య ఉండాలని ఫీజులు రద్దు విధానానికి పునాది వేశారు. దూర విద్యవిధానం పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలో 10 తరగతిలో ఆంగ్ల భాష ఒక సబ్జెక్టుగా ఉండాలనే నిబంధన రద్దు చేశారు. ఫలితంగా ఆంగ్ల భాష ఒక సబ్జెక్టుగా ఐచ్ఛికమైంది. ఇది ఆంగ్ల మాధ్యమ పాఠశాలు, ముఖ్యంగా విద్యారంగం ప్రైవేటుపరం కాకుండా నియంత్రించింది. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేశారు. మనుషుల మలాన్ని నేరుగా ఎత్తిపోయడానికి ఏర్పరచుకొన్న భంగి కులస్థుల విముక్తికి ముఖ్యమంత్రిగా ఉండి ఉద్యమం చేశారు. ఒక నాయకుడుగా సమాజంలో విలువలతో కూడిన ఆదర్శానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం కర్పూరీ ఠాకూర్. వ్యక్తిగత ఆస్తిని వ్యతిరేకించడమే సోషలిజానికి మూలసూత్రమని నమ్మి ఆచరించిన నాయకుడు. జీవితకాలంలో తాను నివసించిన పెంకుటిల్లుకి పైకప్పు మార్చుకోలేని పేదరికం. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కుమార్తె రేణు వివాహానికి విచ్చేసిన వాజపేయి, చంద్రశేఖర్, జార్జ్ ఫెర్నాండెజ్, మధు దండావతే, జయప్రకాష్ నారాయణ వంటి జాతీయ నేతలకు విందు భోజనం పెట్టలేక తేనీరు, బిస్కెట్లతో సరిపుచ్చిన నిరాడంబరత. ఒక సమావేశం లో జార్జ్ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ మా రాష్ట్రంలాగే ముఖ్యమంత్రి పరిస్థితి ఉంది. ఆయన చొక్కాకు ఎన్ని చిరుగులున్నాయో చూడండి. మీరంతా విరాళాలు ఇస్తే ఆయనకు కొత్త చొక్కాకొని ఇస్తాం' అని చమత్కరించి, వెంటనే జోలెపట్టి విరాళాలు సేకరించడం, ఆ విరాళాలు స్వీకరించక ముఖ్యమంత్రి సహాయ నిధికి కర్పూరీ జమ చేయడం, మనకు జీవన విలువలు నేర్పిన సన్నివేశం. కుమారుడు ముఖ్యమంత్రి గా ఉండగా, తండ్రి తన క్షౌర శాలలో వృత్తిపని చేయడం ఏ సమాజం లో చూస్తాం? ఢిల్లీలో తన అధికార నివాసం నుంచి లోక్‌సభకు సైకిల్ తొక్కుకుంటూ వెళ్ళే పార్లమెంటేరియన్ని ఎవరితో పోల్చు కోవాలి. ఇక్కడే 'జననాయక్' కర్పూరీ ఠాకూర్ జీవితాన్ని చరిత్ర విస్మరించలేకపోయింది. ఇటువంటి జీవితాన్ని మనం ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారిలోనే చూడగలం.

# ప్రస్తుత పరిస్థితులలో రోజురోజుకు రాజకీయాలు మారుతున్నాయి

- యువకులు చైతన్యవంతులుగా ఎదగాలి
- ఇచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేరుస్తాము
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- రామన్నపేట నిధాన్ పల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభోత్సవం




భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 29(తీన్మార్ న్యూస్): ప్రస్తుత పరిస్థితులలో రోజురోజుకు రాజకీయాలు మారుతున్నాయని అందుకు యువకులు చైతన్యవంతులుగా ఎదిగి ప్రజాసేవకు అంకితం కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. సోమవారం నాడు నియోజకవర్గంలోని రామన్నపేట మండలం, రామన్నపేట, కొత్తగూడెం, నిధాన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి, రామన్నపేట, నిధాన్ పల్లి గ్రామలలో నూతన గ్రామ పంచాయితీ భవనలను ప్రారంభించారు. అనంతరం నిధాన్ పల్లి గ్రామంలో జరిగిన చేసిన సమావేశంలో మాట్లాడారు. చదువుకున్నోళ్లుగా యువకులు



రాజకీయాల్లో విలువల్ని, రాజకీయాల్లో పద్ధతిని, రాజకీయాల్లో క్రమశిక్షణని, అవినీతి రహిత మైనటువంటి రాజకీయాన్ని ప్రజలకు సేవ చేసేటువంటి రాజకీయాన్ని, ప్రజలకు మంచి చేసి, మేలు జరిగేటటువంటి ఒక విధానాన్ని మనమందరం తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని, గురుతరమైనటువంటి బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. నిధాన్ పల్లి గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి, ఎంతో కృషి చేశారని కొనియాడారు. 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి అవుతున్న సందర్భం లో పదవి లేకున్నా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ గ్రామ ప్రజల తరుపున, నా తరుపున సర్పంచ్ నర్సింహా కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి కాలం 50 రోజులు పూర్తయింది. ఇచ్చిన హామీలలో రెండు గ్యారెంటీలను వెంటనే అమలు చేయడం జరిగిందని, మిగతా గ్యారంటీ పథకాలను అతి త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు లు ఇచ్చి, అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. చదువుకున్న యువతి, యువకులకు 2 లక్షల ఉద్యోగాన్ని సంవత్సరం లోపు ఇవ్వనున్నట్లు, ఏర్పాట్లు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వం మీద ఎల్లవేళలా ఉండాలని కోరారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు గోగు పద్మసత్తయ్య, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండీ రేహాన్, వనం హార్షిని చంద్రశేఖర్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, బడుగు రమేష్, గొదాసు శిరీష పృథ్వీరాజ్, చిల్లర కైలాసం, గుత్తా నర్సింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరి






మల్లారెడ్డి, గాదె శోభారాణి, గంగుల రాజిరెడ్డి, మందడి ఉదయ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జీనుకల ప్రభాకర్, ఎండీ అక్రమ్, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, పట్టణ అధ్యక్షులు ఎండీ జమిరొద్దిన్, ఎంపిడిఓ జి. జేలెందర్ రెడ్డి, తహశీల్దార్ లాల్ బహుదూర్, పంచాయితీ రాజ్ ఏఈ గాలయ్య, ఇరు గ్రామాల కార్యదర్శులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




# కోట్లాది రూపాయల సర్కారు స్థలాలు కబ్జా

- ఇష్టారాజ్యంగా సర్కారు భూముల కబ్జాలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి
- విలువైన భూములకు ఎసరు, నిర్భయంగా ఆక్రమణల దందా
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే భూకబ్జా దారులకు మద్దతు
- వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇబ్రహీంపట్నం బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్






ఇబ్రహీంపట్నం, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే భూకబ్జా దారులకు మద్దతు ఇస్తూ వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఇబ్రహీంపట్నం బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ సోమవారం రోజు రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి పిర్యాదు చేసారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 195,182,206, 238 లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, వందల పిర్యాదులు ఇచ్చినా తూతూ మంత్రంగా రెండు రోజులు పని ఆపుతూ, మళ్ళీ అక్రమ నిర్మాణాలకు తావిస్తున్నారని అధికారులపై



వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని అన్నారు. సర్వే నంబర్ 195 లో బిఆర్ఎస్ నాయకులు సహకార బ్యాంక్ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి దాదాపు 6 ఎకరాల ప్రభుత్వ భూమినీ కబ్జా చేసి అక్రమ షెడ్డు నిర్మాణాలు చేపట్టారని, ఇది ప్రభుత్వ భూమి అని గత ఎం ఆర్ ఓ ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లు వచ్చి పిఓటి కింద కేసు నమోదు చేసి గేటుకు సీజ్ చేశారు. అప్పట్లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కి ఇస్తున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా ఇందిరమ్మ పథకం ద్వారా 51మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తున్నట్లు కూడా ఆర్డర్ కాపీ అందజేశారు. సర్వే నంబర్ 206 లో జెడ్పి రోడ్డు కి ఒక ఎకరం భూమి కబ్జా చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు ఎండీ.అక్బర్ ఆలీఖాన్ పై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమినీ స్వాధీనం చేసుకోవాలి అన్నారు. సర్వే నంబర్ 206 లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా ఇంటి నెంబర్ లు సృష్టించి 59 జీవో లో దరఖాస్తు చేసుకుని కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోనీ ఆ ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ సూచిక సైన్ బోర్డును ఏర్పాటు చెయ్యాలి అన్నారు. సర్వే నంబర్ 238 లో వెంచర్ రోడ్డు కోసం అనాధ ఆశ్రమాల పేరుతో దాదాపు 2 ఎకరాల ప్రభుత్వ భూమినీ కబ్జా చేసిన వారిపై చర్యలతో పాటు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని సైన్ బోర్డును ఏర్పాటు చేయాలి. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 244,104,105 లో,బాట సింగారం సర్వే నంబర్ 10 లో, మజీద్ పూర్ గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులు సహకార బ్యాంక్ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, ఒక గ్రామ సర్పంచ్ కొందరు పత్రికా పాత్రికేయ సోదరులు కలిసి కబ్జాచేసి 59 జీవో లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను రద్దు చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని సైన్ బోర్డును ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లోద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, చేంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, యంజాల రాంబాబు, తధితరులు పాల్గోన్నారు.

# ప్రముఖ సినీ దర్శకులు యన్ శంకర్ కు మర్యాదపూర్వకంగా కలిసిన మధు నాయక్

పాలకవీడు, జనవరి 29(తీన్మార్ న్యూస్): ఎన్కౌంటర్ శ్రీరాములయ్య జయం మనదేరా యమజాతకుడు భద్రాచలం ఆయుధం తెలంగాణ జై బోలో తెలంగాణ సూపర్ హిట్ సినిమాలు తీసిన ప్రముఖ సినీ దర్శకులు ఎన్.శంకర్ కు సోమవారం తమ సొంత గ్రామమైన చిరుమర్తి నివాసంలో గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అదేవిధంగా శంకర్ చిత్రపటాన్ని మధు నాయక్ అందజేశారు. మధు నాయక్ మాట్లాడుతూ జై బోలో తెలంగాణ సినిమా తెలంగాణ రావడానికి ఎంతో ఉపయోగపడిందని తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను మంచిగా చూపించారని, అదేవిధంగా ఉద్యమం యుద్ధం వాతావరణం నడుస్తున్నప్పుడు తెలంగాణ కాన్సెప్ట్ తీసుకుని తెలంగాణ వస్తదో రాదో తెలియదు అయినా అలాంటి సబ్జెక్ట్ పై ముందడుగు వేసి సినిమా తీశారని జై బోలో తెలంగాణ సినిమా లేకపోతే తెలంగాణ ఏర్పడేది కాదన్నారు.



అదేవిధంగా ఉద్యమాల విప్లవాల గురించి సినిమా తీయాలంటే ఏకైక వ్యక్తి ఎన్ శంకర్ అని మధు నాయక్ అన్నారు.

# పండుగ పూట పరేషాన్

మంచిర్యాల, : సంక్రాంతి పండుగ పూట రేషన్ దుకాణాలకు బియ్యం రాకపోవడంతో ప్రజలకు సరఫరా ఆలస్యం అవుతున్నది. పిండి వంటలకు బియ్యం అవసరం కావడంతో రేషన్‌కార్డుదారులు చౌక ధరల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. సాధారణంగా ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం లబ్ధిదారులకు అందించాలి. ఇందుకోసం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి ముందుగానే బియ్యం రేషన్ షాపుల్లోకి చేరుకోవాలి. డిసెంబర్ 31వ తేదీలోగా రావాల్సిన బియ్యం పది రోజులు గడుస్తున్నా రాలేదు. ఉమ్మడి జిల్లాలో సగం రేషన్ షాపులకు మాత్రమే బియ్యం వచ్చాయి. మిగిలిన వాటికి రాలేదు. బియ్యం కోసం అధికారులను అడిగినా, ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లినా.. ప్రయోజనం లేదని రేషన్ డీలర్లు వాపోతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రస్తుతం పంపిణీ ప్రక్రియ నడుస్తున్నది. మొన్నటి వరకు రేషన్ బియ్యం అందలేదు. ఇప్పుడు అన్ని షాపులకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. మంచిర్యాల జిల్లాలో సగం రేషన్ దుకాణాలకు మాత్రమే బియ్యం చేరాయి. పదో తేదీ ముగిసినప్పటికీ రేషన్ రాకపోవడంతో జనం అవస్థలు పడుతున్నారు. సంకాంత్రి పండుగకు పిండి వంటలు చేసుకునేందుకు బియ్యం కోసమని వెళ్తే లేవని చెప్తుండడంతో ఏం చేయలేక ఖాళీ చేతులతో వెనుదిరుగుతున్నారు.

# పెబ్బేర్ విలేకర్లుకు న్యాయం జరగాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు....**



పెబ్బేరు, జనవరి 29(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలో గత ప్రభుత్వం స్థానిక మండలంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించకుండగా పక్క మండలం (శ్రీరంగాపురం) జర్నలిస్టులకు రాజకీయ పలుకుబడితో పెబ్బేరు మండలంలోనే ఇండ్ల స్థలాలు కేటాయించుకొని పట్టాలు పొంది, మాకు అన్యాయం చేశారన్నారు. వాటి పై తమరు తక్షణమే విచారణ జరిపి అట్టి పట్టాలు రద్దుచేసి వారికి పక్క మండలంలోనే (శ్రీరంగాపురం) కేటాయించ వలసిందిగా కోరుతున్నాము. మాకు జర్నలిజం వృత్తిపై ఉన్న మమకారంతో సమాజసేవగా భావించి పనిచేస్తున్న పేద జర్నలిస్టులము (బి.పి.ఎల్). గత ప్రభుత్వం పెబ్బేరు మండలానికి చెందిన జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అర్హత లేకున్నా పత్రిక రంగంలో పని చేయకుండా వార్తలు రాయని వారికి పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. వారు నేడు ఇండ్ల నిర్మాణం చేపట్టుటకు పూనుకుంటున్నారు. వీటి పై కూడా విచారణ జరిపి, అర్హులమై రోజు వార్తలు రాసే మమ్మల్ని పక్కకు పెట్టి, పట్టాలు ఇవ్వకపోవడంతో దీనివల్ల స్థానిక మండల రిపోర్టర్ల మైన మేము నేడు రెండు విధాలుగా అన్యాయానికి గురి కావడం జరిగిందన్నారు. కనుక మా సమస్యను తమరు పరిగణనలోకి స్వీకరించి మాకు జరుగుతున్న అన్యాయం పై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయగలరని కలెక్టర్ ను పెబ్బేరు విలేకర్లు కోరారు.

# అభివృద్ధి పథంలో ఆరుట్ల

**- సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

మంచాల, జనవరి 29(తీన్మార్ న్యూస్): ఆరుట్ల గ్రామాభివృద్ధికి కంకణ బద్ధులై పనిచేస్తూ ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి లో ముందు వరుసలో నిలపడం జరిగిందని ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆరుట్ల గ్రామంలో వాటర్ షెడ్ నిధులు 10 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు 20 లక్షల రూపాయలతో బస్ షెల్టర్, సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసారు. ఈ సంధర్భంగా సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పాలకమండలి అధికారులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి పథంలో నిలిపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ,స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, వార్డు మెంబర్లు చీమర్ల గాలమ్మ, నూకం మమత, దూసరి రమేష్, ఎండీ సద్దాం, రావుల కవితా, జంగయ్య, మానిపాటి వెంకటేష్, రావుల అండాలు, భాషయ్య, ఎన్నిధుల స్వప్నా, సురేష్, పంబాల శివ, ప్యాక్స్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, విలేజ్ సెక్రెటరీ వెంకటేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





యాచారం, జనవరి 29(తీన్మార్ న్యూస్): యాచారం మండల పరిధిలో వివిధ గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు ప్రజాబంధు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేసారు. మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ, మల్కీజ్ గూడ, గ్రామాలలో అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్ల పనులను తమ్మలోనిగూడ లో సీసీ రోడ్లు, డాక్రా భవనానికి శంకుస్థాపన, బీసీ కమ్యూనిటీ హాల్, అండర్ డ్రైనేజీ సీసీ రోడ్ల పనులను లక్ష 69 వేల నిధులతో, మాల్ గ్రామ పంచాయతీ లో వివిధ అభివృద్ధి పనులకీ ఎమ్మెల్యే ఎంపీపీ కొప్పు సుకన్య, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేని కలిసిన ఆయా గ్రామాల ప్రజలు గత ప్రభుత్వ పాలన యొక్క అసమర్థత వల్ల అనేకమైనటువంటి సమస్యలు అలాగే ఉండిపోయాయని వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు. వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే భరోసాను కల్పిస్తూ వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పగా తమ్మలోని గూడ గ్రామ ప్రజలందరి సమక్షంలో బస్సు ప్రారంభించి మాట నిలబెట్టుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు చీర యాదమ్మ శేఖర్, పడకంటి కవితా శేఖర్ గౌడ్, అర్చన జంగయ్య, ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, గులాం ఇష్రత్ సుభానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజి రెడ్డి, దావూద్, మాస బాల్‌రాజ్, పూసల మురళి, గుడుగుంట్ల కృష్ణ, తధితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ యూ టి ఎఫ్ ఆధ్వర్యంలో కూరెళ్ళ విఠలాచార్యులు కి సన్మానం



రామన్నపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): ప్రముఖ కవి, అభినవ పోతన కూరెళ్ళ విఠలాచార్యులు కి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎల్లంకి గ్రామంలోని వారి నివాసం మరియు గ్రంథాలయంలో పూలదండ, శాలువాతో సన్మానించడం మరియు టి ఎస్ యూ టి ఎఫ్ డైరీ, క్యాలెండర్, అనుబంధ పుస్తకాలను బహుకరించారు. గత సంవత్సరం జరిగిన జిల్లా మహాసభలకు కూరెళ్ళ ముఖ్యఅతిథిగా వచ్చారని ఈ సందర్భంగా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ గుర్తు చేశారు. కార్యక్రమంలో రామన్నపేట మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు టేకుల మల్లారెడ్డి, సిరిషాల కృష్ణయ్య, గోవర్ధనా చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన ఎమ్మెల్యే వీరేశంగారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జనపాల కిషన్, రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎండి రెహన్,



ఎండి.జమీరుద్దీన్, జెల్లా వెంకటేశం, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వనం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్స్ ను అందజేత

**- మంచాల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల పరిధిలోని కాఘజ్ ఘట్, లోయపల్లి, కోర్రవాని తండా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు మంచాల మండల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ప్రొసీడింగ్స్ ను అందజేసారు. కాగజ్ ఘట్ గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ మరమ్మత్తుల కోసం 2లక్షల 65 వేల రూపాయలు, లోయపల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు 2లక్షల 25 వేల రూపాయలు, కోర్రవాని తండాలో అండర్ గ్రౌండ్, సిసి రోడ్డు నిర్మాణం కొరకు 3 లక్షల 10 వేల రూపాయలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మండల్ కోఆప్షన్ సభ్యులు వాజిద్ భాయ్, మోహన్ నాయక్, చంటి నాయక్ లకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు కేటాయించి విడతలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంచాల మండలాన్ని జిల్లాలోని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి సాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మంచాల మండలాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు.







# రాజాపేట మండల సర్పంచ్ లకు సన్మానం

రాజపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని 23 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలోసమావేశ మందిరంలో ఎంపీపీ గోపగాన్ని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచుల సేవ అభివృద్ధి పనులపై పలువురు మాట్లాడుతూ వారిని కొనియాడారు. అనంతరం ప్రత్యేక మెమొంటో శాలువా పూలదండతో సర్పంచ్ లను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశరావు, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, ఎంపీఓ దినకర్, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ, మండల పరిషత్ ఉద్యోగులు సిబ్బంది, వివిధ గ్రామాల పెద్దలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ లను సత్కరించారు. అనంతరం జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీవో జ్ఞానప్రకాశరావును సత్కరించి ప్రశంసించారు.



# గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులకు సన్మానం



యాచారం, జనవరి 29(తీన్మార్ న్యూస్): యాచారం మండలం మాల్ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మాల్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. త్వరలో పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉపసర్పంచ్ గెనమోని మాధవి గోపాల్ తో కలిసి వార్డు సభ్యులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వార్డు సభ్యులు అందరు కలిసి సర్పంచ్ ని ఘనంగా సత్కరించి గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్బంగా సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతు తాము పధవిలో ఉన్నా లేకున్నా మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తాము అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు సిద్ధగోని యాదయ్య, చిన్నోల మాధవి మల్లేష్, గెనమోని మాధవి గోపాల్, దేరంగుల కృష్ణ, ఎనుక శేఖర్, పడకంటి శేఖర్, వరికుప్పల తిరుమలేష్, కానమోని సబిత, కడమంచి యాదమ్మ, నీల రజిత రమేష్, అందేకర్ అనిత రవి, దేరంగుల శివ, నాయకులు రాజి రెడ్డి, మాస బాల్ రాజ్, గిరి గాలయ్య, గుడుగుంట్ల కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలమోని రామలింగం, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు

రాజపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేట వేదికగా సోమవారం రోజున ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) రాజపేట మండలం శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్పెల్ విజర్డ్, డ్రామా లో మండల స్థాయి కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో మండలంలోని వివిధ పాఠశాల కు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రదర్శన అంశాలను ప్రదర్శించారు. స్పెల్ విజార్డ్ విభాగంలో ప్రధమ బహుమతి కొన్నె రిషిత జడ్పీహెచ్ఎస్ రాజపేట, ద్వితీయ బహుమతి నల్ల శ్రావణి, జడ్.పి.హెచ్.ఎస్ బేగంపేట, అలాగే డ్రామా విభాగంలో ప్రధమ బహుమతి జడ్పిహెచ్ఎస్ రాజపేట, ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ కుర్రారం పాఠశాలలకు చెందిన విద్యార్థులు అందుకున్నారు .ఈ సందర్భంగా ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభ వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని, ఇంగ్లీషు ఉపాధ్యాయులు చొరవ తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు



నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని వివిధ పాఠశాలలలో పనిచేస్తున్న ఇంగ్లీషు ఉపాధ్యాయులు డా. వి.రాములు, సట్టు జయంత, కరుణ, కీసరి రమేష్, కరుణకుమారి, వరలక్ష్మి, మధు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్పెల్ విజర్డ్ కాంపిటీషన్లో ద్వితీయ స్థానం



**– పొందిన కుర్రారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు**

రాజాపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): మండల స్థాయి ఆంగ్లభాష ప్రావీణ్యం కాంపిటీషన్ పోటీలు సోమవారం రాజాపేట జిల్లా ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ పోటీలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలు కరుణ ఆధ్వర్యంలో కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పరమేష్, ఉపాధ్యాయులు ఎస్.రాజు,లక్ష్మీ స్వరాజ్యం, సుజాత, కళ్యాణి, వెంకటేష్, గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వివాహ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి



రాజాపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రానికి చెందిన నంగునూరు శ్రీనివాసులు సుస్మిత దంపతుల 25వ, వివాహ దినోత్సవవేడుకల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాదంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల ఆర్యవైశ్యులు, కుటుంబ సభ్యులు బంధువులు ఆప్తులు స్నేహితులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





రాజపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, దూది వెంకటాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకొని ఉన్నట్లు చెప్పారు. అంతకుముందు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సర్పంచి వస్పరి ధనలక్ష్మి విష్ణు, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు భారాస నాయకుల ఆందోళన

భువనగిరి: గత ప్రభుత్వంలో మంజూరు చేసినటువంటి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటేనే లబ్ధిదారులకు అందజేయాలని భువనగిరి తహసీల్దార్కు భారాస పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు అయినా ఇంకా చెక్కుల పంపిణీ ఆలస్యం చేస్తున్నారని భారాస పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్, పురపాలక సంఘం వైస్ ఛైర్మన్ చింతల కృష్ణయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బర్రె రమేష్, మాజీ కౌన్సిలర్ తాడేం రాజశేఖర్, నక్కల చిరంజీవి యాదవ్, అంజద్, కాజం, నిలిగొండ శివకుమార్, సిరిపంగా సుభాష్, నాకోటి నగేష్, సున్నం వెంకటేష్, ఇస్మాయిల్, పట్టణ యువజన అధ్యక్షుడు పెంట నితీష్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఇండ్ల శీను, శివకుమార్, అజయ్ తిదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

**– ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

రాజాపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): రైతులు వ్యవసాయ తో పాటు పాడి పాడి పరిశ్రమపై దృష్టి సారించి ఆర్థిక పరిపుష్టిని సాధించాలని పేర్కొన్నారు. సోమవారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం పారుపల్లి క్యాలెండర్ ను సోమవారం ఆయన తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి సారించి అధిక లాభాలు పొంది రైతులుఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. మదర్ డైరీ ని లాభాల బాటలో తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాలే నరసింహులు, బొందు గుల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ మాధవరం శేఖర్, మాజీ చైర్మన్ భూపతి మహేష్ జూకంటి వీరయ్య, కందుకూరి బాలమల్లు, కొజ్జిగ ఉప్పలయ్య, మోత్కుపల్లి



యాకయ్య, కాలే బిక్షపతి, జూకంటి చిన్న వీరయ్య, భూపతి మహేందర్, వంచన గేషమ్మ, కదారు బాలయ్య, మహిపాల్, ఈశ్వర్, ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినిమా డైరెక్టర్ల సంఘం లో రాజపేట కళ్యాణ్ కాకర్ల కు చోటు

రాజాపేట, జనవరి 29(తీన్మార్ న్యూస్): రాజపేటకు చెందిన డైరెక్టర్ కళ్యాణ్ కాకర్ల కు తెలుగు సినిమా డైరెక్టర్ల అసోసియేషన్ లో చోటు దక్కింది. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే తెలుగు దర్శకుల సంఘం ఎన్నికల్లో సీనియర్ దర్శకులు సముద్ర ప్యానల్ లో ఈసీ మెంబర్ గా ఆకాశం రావడం సంతోషకరమన్నారు. ఈ అవకాశంతో టి.ఎఫ్.డి.ఏ. కి సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డైరెక్టర్ కళ్యాణ్ కాకల్ల చెప్పారు. రాజపేట రైతుబిడ్డ కళ్యాణ్ కాకల్ల సినిమా రంగంలో డైరెక్టర్ గా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ముందుకు వెళ్లడం రాజపేటకే గర్వకారణం అని గ్రామస్తులు అన్ని పార్టీల నాయకులు ప్రతినిధులు జర్నలిస్టులు అన్నారు. తనకు నచ్చిన సినిమా రంగంలోని దర్శకవృత్తిని ఎంచుకొని ఎన్నో ఒడిదొడుకులను తట్టుకుంటూ నష్టమైన కష్టమైనా ముందుకు సాగుతున్న దర్శకులు కళ్యాణ్ కాకర్ల తాను ఎంచుకున్న వృత్తిలో రాణించి మంచి ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు.



# పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి

**– విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు...**

**– గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది**

**– నూతన ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దు**

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 29(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉన్నత విద్యలో టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా



ట్యూషన్ ఫీజు,మెస్ ఫీజులు రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్,10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని, జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పర్వీన్, రాజు జిల్లా నాయకులు తరుణ్, శరణ్య, శరీఫా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

**– నూతన ప్రభుత్వం గత పాలకుల తప్పిదాలు చేయొద్దు**

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం**

భద్రాద్రి జిల్లా ప్రతినిధి, జనవరి 29(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు, వేలాది మంది గా విద్యార్థులు హాజరయ్యారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల నుండి నూతన కలెక్టరేట్ భవనం వరకు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లోనికి అనుమతించాలని నినాదాలు చేయడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్



మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న 26 వేల ఉపాధ్యాయ పోస్టులు, ఉపాధ్యాయేతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉన్నత విద్యలో టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యూషన్ ఫీజు, మెస్ ఫీజులు రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్, 10వ తరగతి విద్యార్థులకు



స్పెషల్ మెనూ అందించాలని, జిల్లాలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ములకలపల్లి సుజాత నగర్ కొత్తగూడెం మండల కేంద్రాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు మెమొరాండం అందజేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్, బయ్యా అభిమన్యు,కె సందీప్,బి అభిమిత్ర, జిల్లా సహాయ కార్యదర్శి మంద నాగకృష్ణ, జిల్లా నాయకులు యశ్వంత్, రామ్ చరణ్, ప్రవీణ్, పవన్, చరణ్, భవాని, సుధీర్ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి సాగర్, నాయకులు నిఖిల్, ప్రణయ్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యానికి ఆద్యుడు ఎన్టీఆర్: మంత్రి



ఖానాపురం హవేలి: దేశంలో సంక్షేమ రాజ్యానికి ఆద్యుడు నందమూరి తారక రామారావు అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ భవన్కు సోమవారం వెళ్లారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినా తన గెలుపునకు కృషి చేసిన తెదేపా కార్యకర్తల కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిం చారు. తెదేపా ఖమ్మం నియోజకవర్గ ఇన్ఛార్జి కూరపాటి వెం కటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. తుమ్మల మాట్లాడు తూ ఎన్టీఆర్ రూపొందించిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా మార్గద ర్శిగా మారాయన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా ఎన్టీఆర్ సంక్షేమ రాజ్యం ఆశయం కోసం పనిచేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏపీలోనూ అందరం కలిసి తెదేపాను గెలిపించుకోవాలని చెప్పారు. తెదేపా పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేతినేని గుత్తా సీతయ్య, నల్లమల రంజిత్, బీవీ రాఘవులు, కన్నేటి పృథ్వీ, కూచిపూడి జై, కార్పొరేటర్ మంజుల పాల్గొన్నారు.

# పరిహారం అందేనా.. కష్టాలు తీరేనా..?

కొత్తగూడెం:మిగ్జాం తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వ పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. డిసెంబరు మొదటి వారంలో సంభవించిన అకాల వర్షాలు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని రైతుల్లో విషాదాన్ని నింపాయి. వరి, మిరప, పత్తి, మొక్కజొన్న, ఇతర ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో తుపాను వల్ల నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించింది. అయినప్పటికీ రైతుల ఖాతాల్లో పరిహారం సొమ్ము జమకాలేదు. వర్షాకాలం సాగు చేసిన పంటలను మిగ్జాం తుపాను నాశనం చేయటంతో రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. యాసంగి సాగు పెట్టుబడికి అవస్థలు ఎదుర్కొం టున్నారు. రైతుబంధు సొమ్ము జమకాకపోవటంతో యాసంగి సాగు మరింత కష్టతరమవుతోందని అన్నదాతలు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో 12 ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాను. పంట ఆరబెట్టి మిల్లింగ్ చేసే దశలో తుపాను ధాటికి పూర్తిగా దెబ్బతింది. సుమారు రూ. 2 లక్షలపైనే నష్టపోయాను. పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపించినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ పరిహారం మాత్రం అందలేదు. ఎనిమిదెకరాల్లో వరి, రెండెకరాల్లో మిరప పంట సాగు చేశాను. వరి పంట చేతికందే దశలో మిగ్జాం తుపానుతో తీవ్రంగా నష్టపోయాను. రెండెకరాల మిరప తోట నేలమట్టమైంది. సుమారు రూ. 3లక్షల వరకు నష్టం వాటిల్లింది. అధికారులు వివరాలు సేకరిం చారు. పరిహారం సొమ్ము ఖాతాలో జమకాలేదు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందిస్తే యాసంగి సాగుకు ఇబ్బంది ఉండదు.

# వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలి: ఇన్ఛార్జి కలెక్టర్

నల్గొండ :నూతన సంవత్సరం సందర్భంగా వినూత్న ఆలోచనలతో జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని ఇన్ఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్పాటిల్ సూచించారు. నల్గొండ కలెక్టరేట్లో నూతన సంవత్సరం సందర్భంగా కేకు కోశారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజలకు కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు కలెక్టర్కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, మిర్యాలగూడ ఆర్డీవోలు రవి, చెన్నయ్య, జెడ్పీ సీఈవో ప్రేమ్కరణ్రెడ్డి, పుర కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో విష్ణువర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్.శ్రీనివాస్, బీసీ అభివృద్ధి అధికారి ఖాజానజీం అలీ, డీఆర్డీవో కాళిందిని, భూగర్భశాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్రావు, టీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి... నల్గొండ విద్యావిభాగం: కొత్త సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాల యంలో పీఆర్టీయూటీఎస్– 2024 కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు.పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వీవీఎస్ ఫణికుమార్, ప్రధానకార్యదర్శి కాలం నారాయణరెడ్డి, గౌరవధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కళావతి, అనితారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం.. సాయంత్రం.. పదికి ప్రత్యేకం

నడిగూడెం: పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలనే సంకల్పంతో జిల్లా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. ఇప్పటికే నవంబరు ఒకటి నుంచి డిసెంబరు 31 వరకు పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రారంభ సమయం కంటే గంట ముందు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించారు. ఈ ఏడాది నిర్వహించే వార్షిక పరీక్షల తేదీని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. మార్చి 18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో పదో తరగతి విద్యార్థులకు ఉదయం స్టడీ అవర్తో పాటు, సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత మరో గంట సేపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల నుంచి మార్చి 15 వరకు పాఠశాలల్లో నిర్వహించే అధ్యయన తరగతులపై ప్రత్యేక కాల నిర్ణయ ప్రణాళికను సిద్ధం చేసింది. స్టడీ అవర్లో ఏ రోజు ఏ సజ్జెక్టు నిర్వహించాలో అందులో పొందుపర్చింది. అన్ని పాఠశాలల్లో ప్రణాళికను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించింది. అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు లక్ష్య మాడ్యూల్లో తెలిపిన విధంగా ప్రత్యేక తరగతుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రత్యేక తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పాఠశాలల ఉపాధ్యాయులను ఆదేశించారు.

# ఇందిరమ్మ కరుణించేనా..?



మహబూబాబాద్: ఈయన దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన గుంటుక సోమయ్య. గత భారాస ప్రభుత్వం రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసింది. సొంతింటి కల నెరవేర్చుకునేందుకు పాత పెంకుటిల్లును కూల్చి నూతన ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి పిల్లర్ల గుంతలు తవ్వుకున్నారు. ఇసుక తెప్పించుకున్నారు. కూల్చిన ఇంటి పక్కనే రేకుల షెడ్ వేసుకుని ఉంటున్నారు. ఇంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. సర్కారు మార్పుతో అప్పటి గృహలక్ష్మి పథకం అందుతుందా లేదా అనే భయంతో ఉన్నారు. ఆ పథకం అందించకుంటే ఈ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు పథకంలో తన పేరు చేర్చి రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని సోమయ్య విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మహిళ వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నారాయణగిరి శారద. వీరికి సొంత ఇల్లు లేదు. గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేసింది. కొత్తింటి నిర్మాణ పనులు సొంతంగా ప్రారంభించారు. పిల్లర్ల నిర్మాణం వరకు చేపట్టారు. ఇప్పటి వరకు రూ. 6 లక్షలు ఖర్చు చేశారు. ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదు. ప్రస్తుతం కిరాయి ఇంట్లో ఉంటున్నారు. భర్త క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. శారద బీడీలు చుడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ప్రభుత్వం మారడంతో గృహలక్ష్మి పథకం అందిస్తారా..లేదా.. అనే మీమాంసలో ఉన్నారు.గత భారాస ప్రభుత్వం అమలు చేసిన గృహలక్ష్మి పథకంపై నీలినీడలు కమ్ముకు న్నాయి. దీంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ పథకం కింద ఇల్లు మంజూరైందన్న సమాచారంతో కొంత మంది పాత ఇంటిని కూల్చేసుకు న్నారు. కొందరైతే సొంత ఖర్చులతో పిల్లర్ల వరకు నిర్మించుకున్నారు. ఇంకొందరైతే నిర్మాణానికి అవసరమైన సామగ్రి తెచ్చిపెట్టుకున్నారు. ఇంతలోనే ఎన్నికలు.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని కొనసాగించేది లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నూతన ప్రభుత్వం ఆరుగ్యారంటీల్లోని ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ పథకంలోనైనా తమకు ప్రాధాన్యం కల్పించాలంటూ లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో గత ప్రభుత్వం అమలు చేసిన గృహలక్ష్మి పథకానికి చాలా చోట్ల అర్హులను ఎంపిక చేశారు. సొంత ఇంటి జాగా ఉన్న వారికి నియోజకవర్గానికి 3 వేల చొప్పున 36 వేల ఇళ్లను కేటాయించారు. ఎన్నికలకు ముందే దరఖాస్తులు తీసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎంపిక చేపట్టారు. ఒక్కో ఇంటికి రూ.3 లక్షల చొప్పున ఇస్తామని నిర్ణయించారు.. వీటిని మూడు దశల్లో చెల్లిస్తామని విధివిధానాలను ఖరారు చేసింది. సొంతింటి కల నెరవేరబోతుందనే ఆశతో పాత ఇంటిని కూల్చేసి అదే స్థానంలో కొత్తింటి పనులు చేపట్టిన లబ్ధిదారుల్లో చాలా మంది రేకులతో, పరదాలతో తాత్కాలిక ఇంటి నిర్మాణం చేసుకుని ఉంటున్నారు. కొందరు అద్దె ఇళ్లు వెతుక్కున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ, పర్వతగిరి, వర్ధన్నపేట, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, గూడూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాలతోపాటు మిగిలిన జిల్లాల్లోనూ ఇలాంటి బాధితులున్నారు. గృహలక్ష్మి పథకం ఆశకు పోయి ఉన్న ఆధారాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలి పెరగడంతో తాత్కాలిక ఇంట్లో ఉండేందుకు అవస్థలు పడుతున్నారు. గృహలక్ష్మి పథకంలో ఎంపికై ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన వారందరూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆశలు పెట్టుకున్నారు.

## పోలీసు శాఖలో ఉద్యోగ విరమణల పర్వం

వరంగల్ :మూడు సంవత్సరాల కిందట అప్పటి ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అన్ని శాఖల్లో చాలా వరకు ఖాళీల భర్తీ చేయనవసరం లేకుండా పోయింది. మూడేళ్లు గడవగా, ఇపడు 61 ఏళ్ల వయసున్న వారంతా ఉద్యోగ విరమణ చేయనున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలతోపాటు పోలీసు శాఖలో కూడా 2024 మార్చి 31 నుంచి ఉద్యోగుల పదవీ విరమణ ప్రారంభం కానుంది. వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఆర్మ్‌డ్, సివిల్ విభాగంలో హెడ్‌కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు 48 మంది పదవీ విరమణ పొందనున్నారు. ఈమేరకు కమిషనరేట్ అధికారులు జాబితాను తయారు చేశారు. వీరు రిటైరయితే కొత్తగా అంతమందికి పదోన్నతులు లభించనున్నాయి. ఏడాది మొత్తంలో 48 మంది పదవీ విరమణ పొందడంతో పోలీసు శాఖలో కొంత వరకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశం ఉంది. కమిషనరేట్‌లో ప్రత్యామ్నాయ మార్గాలు చేసుకునేందుకు కూడా అవకాశం లేదు. వరంగల్ కమిషనరేట్‌లో రోజురోజుకు జనాభా పెరుగుతోంది. ప్రతి వెయ్యి మందికి ఒకరు ఉండాలి. మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్న కమిషనరేట్ పరిధిలో సుమారు 18 లక్షల మంది జనాభా ఉండగా 1800 మంది పోలీసులు అవసరం. ప్రస్తుతం 1500 మంది మాత్రమే ఉన్నారు. దాదాపు 300 వరకు ఖాళీలుండగా, ఈ సంవత్సరం ఉద్యోగ విరమణ చేసే వారితో మరిన్ని ఖాళీలు ఏర్పడనున్నాయి.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ చాలా కీలకమైంది. ఇతర ప్రభుత్వ శాఖల్లో మాదిరిగా పోలీసు శాఖలో ఉద్యోగ నియమకాలు వెంటనే జరగవు. ఉద్యోగ ప్రకటన వెలువడిన




తర్వాత దశలవారీగా నియామక ప్రక్రియ ఉంటుంది. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఏడాది తర్వాత మాత్రమే విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. పోలీసు శాఖలో ఉద్యోగానికి ఎంపికైన వారికి ఏడాది పాటు పోలీసులు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత వారు ఉద్యోగంలో చేరి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇలా పదవీ విరమణ పొందిన తర్వాత వెంటనే ఉద్యోగాల భర్తీ ఉండదు. పోలీసు శాఖలో 2023లో ఉద్యోగాల నియమకాల కోసం ప్రకటన విడుదల చేసి నియమక ప్రక్రియ చేపట్టారు. రాతపరీక్షలు, దేహదారుఢ్య పరీక్షలు పూర్తయ్యాయి. ఫలితాలు కూడా విడుదల చేశారు. కొంత మంది అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం ఈ వివాదం కోర్టులో ఉంది. దీంతో వెంటనే ఉద్యోగాలు భర్తీ అయ్యే అవకాశం లేదు. కోర్టులో వివాదం ముగిసిన తర్వాత ఎంపికైన అభ్యర్థులకు ఏడాదిపాటు శిక్షణ ఇచ్చిన పిదప తిరిగి వారిని ఉద్యోగంలో చేర్చుకుంటారు. ఉద్యోగ విరమణ పొందిన వారి స్థానంలో ఖాళీలు ఉంటాయి.


## చిగురిస్తున్న ఆశ..మెగా డీఎస్సీ



మహబూబాబాద్: బడులు లేని ఊరు ఉండకూడదని, ఉపాధ్యాయులు లేరని మూసివేసిన చోట అవసరమైన మేరకు నియామకాలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అందుకు మెగా డీఎస్సీ నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. గతంలోని ఖాళీలకు తోడుగా ఇప్పుడు పోస్టుల సంఖ్య మరింత పెరగనుంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీఎడ్, బీఎడ్ శిక్షణ పొంది కొలువే లక్ష్యంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్న వేలాది మంది నిరుద్యోగుల్లో ఆనందం నెలకొంది. గతేడాది విడదలైన నోటిఫికేషన్ ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారందరూ ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో సన్నద్ధం కానున్నారు. ఇందుకోసం సొంతూళ్ల వదిలి పట్టణాల బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ నిర్వహించి భర్తీ చేస్తే ఎంతో మందికి ప్రయోజనం చేకూరనుంది. గత ప్రభుత్వ హయాంలో వచ్చి డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉమ్మడి జిల్లాలో 532 పోస్టుల భర్తీకి సిద్ధమైంది. అప్పుడు స్కూల్ అసిస్టెంట్ 163, ఎస్‌జీటీలు 245, భాషాపండితులు 94, వ్యాయామ ఉపాధ్యాయులు 30 పోస్టులను ఖాళీలుగా చూపారు. వీటి కోసం వేలాది మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు పదోన్నతులు చేపట్టడంతో, పదవీ విరమణతో అయ్యే ఖాళీలతో పోస్టుల సంఖ్య పెరగనుంది. దీంతో దరఖాస్తుల సంఖ్య కూడా పెరిగే అవకాశాలున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 336 పాఠశాలలు చాలా వరకు పిల్లలు లేరని మూతబడ్డాయి. సర్కారు తీసుకోబోతున్న నిర్ణయంతో ఈ బడులకు మహర్దశ పట్టనుంది. అవి త్వరలోనే పునఃప్రారంభం కానున్నాయి. ఆ బడుల్లో బోధన చేయడానికి కొత్త సార్లు రానున్నారు. మరల ఆ గ్రామాల్లో, గూడేల్లో, తండాల్లో బడి గంట మోగనుంది. రెండేళ్ల కిందట బీఈడీ పూర్తి చేసి డీఎస్సీ ప్రకటన కోసం ఎదురుచూశా. గత ప్రభుత్వం గతేడాది తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తు చేసుకుని బాగా చదువుతున్నాను. నిర్ణీత సమయానికి పరీక్ష నిర్వహించకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యా. ఇప్పుడు కొత్త ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడానికి తీసుకున్న నిర్ణయం మంచిది. సర్కారు త్వరితగతిన నోటిఫికేషన్ జారీ చేసి సకాలంలో పరీక్షలు నిర్వహిస్తే నిరుద్యోగులకు మేలు జరుగుతుంది. గతంలో డీఎస్సీ రాశాను. అప్పుడు కొద్ది మార్కుల తేడాతో కొలువు సాధించలేకపోయాను.

## నిలిచిపోయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు

ములుగు:జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. మినీ స్టేడియం మంజూరై దాదాపు 9ఏళ్ల అవుతోంది. ఇప్పటి వరకు అది కార్యరూపం దాల్చలేదు. అన్ని ఆటంకాలను అధిగమించి ఏడాది క్రితం పనులు ప్రారంభమైనా.. నిధులు లేకపోవడంతో సదరు గుత్తేదారు పనులు నిలిపివేశాడు. దీంతో మినీ స్టేడియంపై యువత పెంచుకున్న కలలు నెరవేరడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ స్టేడియం నిర్మాణ పనులు, నిధుల విడుదలపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 2014లో మినీ స్టేడియం నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా 2014 నుంచి అధికారులు స్థలాన్వేషణ ప్రారంభించారు. తొలుత ములుగు మండలం జాకారం సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. జిల్లా కేంద్రానికి ఈ స్థలం దూరంగా ఉండడంతో పాటు అక్కడ నెలకొన్న



కొన్నిఆటంకాలతో ఆస్థలాన్ని రద్దు చేశారు. కొంత కాలం తర్వాత ములుగులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో6 ఎకరాల స్థలం కేటాయించారు. గుత్తేదారు పనులు ప్రారంభించే సమయంలో ఈ స్థలం అటవీశాఖకు చెందినదని కారణాన్ని చూపుతూ సంబంధిత అధికారు లు గుత్తేదారుకు చెందిన జేసీబీని సీజ్ చేసి అతనికి జరిమానా విధించారు.

# ‘ఆపరేషన్ స్మైల్’ షురూ ?

ఆదిలాబాద్: చెత్త కుప్పలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో ఇప్పటికీ వీధిబాలలు దర్శనమిస్తున్నారు. చదువుకోవాల్సిన చిన్నారులు చిత్తు కాగితాలు ఏరడంతో పాటు బట్టీల్లో ఇటుకలు మోస్తున్నారు. పుస్తకాలతో కుస్తీ పడాల్సిన వారు మెకానిక్ షెడ్లలో పానాలతో కాలం వెల్లదీస్తున్నారు. పరిశ్రమలు, హోటళ్లు, లాడ్జీల్లో వెట్టిచాకిరీ చేస్తూ బతుకులు దుర్భరం చేసుకుంటున్నారు. ఇలాంటి వారిని విముక్తి చేసేందుకు ఏటా జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఈనెల 1 నుంచి 31 వరకు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డీసీపీయూ), కార్మిక, విద్య, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో సమన్వయంతో కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల చెంతకు చేర్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. అలాగే బాల కార్మికులను విముక్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు.జిల్లాలోని ఆదిలాబాద్, ఉట్నూర్‌లో రెండు బృందాలను ఏర్పాటు చేసి నెల పాటు తనిఖీలు చేపట్టనున్నారు. హోటళ్లు, రైల్వేస్టేషన్, బస్టాండ్, ఇటుకబట్టీలు, మెకానిక్ షెడ్లు తదితర ప్రాంతాల్లో వివిధ పనులు చేపడుతున్న చిన్నారులను గుర్తించి వాటి నుంచి విముక్తి చేయించేలా ముందుకు సాగుతున్నారు. ఈ బృందంలో పది మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. అలాగే కార్మిక శాఖ, విద్య, రెవెన్యూ శాఖాధికారులు ఉంటారు. గుర్తించిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు ప్రవేశపెట్టి యజమానులపై కేసులు నమోదు చేస్తారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి సొంత గూటికి చేర్పించనున్నారు.



గతేడాది ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రలకు చెందిన తప్పిపోయిన దాదాపు ఎనిమిది మంది పిల్లలను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్పించారు. ఎఫ్ఐఆర్‌ను క్లోజ్ చేయించారు. తప్పిపోయిన చిన్నారులు, వీధిబాలలు పాఠశాలల్లో చేరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను చేపడుతోంది. ఏటా జనవరి, జూలైలో ఈ కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో మార్పు కానరావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో పూర్తిస్థాయిలో చిన్నారుల మోములో చిరునవ్వులు కనిపించకుండా పోతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని పకడ్బందీగా కొనసాగిస్తే పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని అభిప్రాయ పడుతున్నారు.

# మళ్లీ ‘పంటల బీమా’..?

ఇచ్చోడ: వచ్చే ఖరీఫ్ నుంచి పంటల బీమా పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో ఖరీఫ్, రబీ పంటల సాగు సమయంలో ఏటా వేల ఎకరాల్లో పంట నష్టం సంభవిస్తుంది. గతంలో ఈ పథకం అమలులో ఉండగా గత ప్రభుత్వం 2020 నుంచి వైదొ లిగిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా చేతికొచ్చిన పంటలు కళ్ల ముందే నష్టపోయిన రైతులకు పరిహారం అందని పరిస్థితి. అయితే ఇటీవల కొలువుదీరిన కొత్త ప్రభుత్వం రైతు యూనిట్‌గా పంట బీమా పథకం అమలుకు యోచిస్తుండడం గమనార్హం. ఏటా అకాల వర్షాలు, వడగళ్ల వానతో చేతికొచ్చిన పంటలు నష్టపోవాల్సి రావడం జిల్లా రైతులకు పరిపాటిగా మారింది. జిల్లాలో అత్యధికంగా సాగు చేసే పత్తి, సోయా పంటలపై బీమా చేసుకున్న వారికి కొంత ఆలస్యంగానైనా గతంలో పరిహారం అందింది. 2017 నుంచి 2020 వరకు పంటల బీమా ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధిపొందారు. అయితే గత ప్రభుత్వం 2020లో పంట బీమా నుంచి వైదొలగడం రైతులకు



శాపంగా మారింది. జిల్లాలో 2020-21లో 18,300 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అలాగే 2021-22లో 13,600 ఎక రాలు, 2022-23లో 16,290 ఎకరాల్లో పంటలు నష్టపోవాల్సి వచ్చింది. అయితే బీమా పథకం లేకపోవడంతో రైతులకు పరిహారం అందని పరిస్థితి. జిల్లాలో ఏటా అతివృష్టి, అనావృష్టితో రైతులు చేతికొచ్చిన పంటలను నష్టపోవాల్సి వస్తుంది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పంటల బీమా పథకం తిరిగి ప్రారంభించి రైతులను అదుకోవాలి.

## ప్రభుత్వ పథకాల అమలులోఉద్యోగులే కీలకం



కరీంనగర్:ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగులపాత్ర కీలకమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీవో) 2024 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సంఘం నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపగా కేక్ కట్ చేశారు. ఉద్యోగులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి నిష్పక్షపాతంగా తీసుకెళ్లాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఉద్యోగికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సూచన మేరకు బొకెలు కాకుండా 50 బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నర్సింహస్వామి, ట్రెజరర్ కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, రమేశ్ గౌడ్, మన్మీత్ సింగ్, అక్బర్, సుధీర్, పవన్‌కుమార్, శారద, సబిత, కనకదుర్గ, శివాని, జ్యోతి, క్లాస్‌ఫోర్ జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి నర్సింహారెడ్డి, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి లీడర్లు సతీశ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిపై చలిపంజా

కరీంనగర్ :రైతులకు వ్యవసాయం తర్వాత ప్రధాన ఆదాయ వనరు పశుసంపద. అన్నదాతలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.10 లక్షల రైతులు పాడిపశువులపై ఆధారపడి జీవిస్తున్నారు. మన జిల్లా ప్రజల పాల అవసరాలు తీర్చడంతో పా టు ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. అయితే ఇటీవల పెరిగిన చలితో పాల ఉత్పత్తి ఘననీయంగా పడిపోయింది. రెండు నెలల క్రితం ఉమ్మడి జిల్లాలో రోజుకు 2.85 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి కాగా ప్రస్తుతం 2 లక్షల లీటర్లకు పడిపోయింది. జిల్లాలో వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా పాల సరఫరా లేదు. పశుగ్రాసం లేమి, పడిపోతున్న ఉష్ణోగ్రతలతో గేదెలు, ఆవులు తక్కువ పాలు ఇస్తున్నాయి. రైతులు వరిపంటను హార్వెస్టర్‌తో కోయిస్తుండడంతో పశుగ్రాసం కొరత ఏర్పడుతుంది. జిల్లాలో పచ్చికబయళ్లు లేకపోవడంతో ఆరుబయట పచ్చిగడ్డి సైతం పశువులకు దొరకడం లేదు. దీనికితోడు దాణా ఖర్చులు బాగా పెరగడం పశుపోషకులకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో చాలా మంది పాడిరైతులు తమ పశువులకు విక్రయించేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4 లక్షల గేదెలు, 75 వేల ఆవులు ఉన్నాయి. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ సంస్థ, ముల్కనూర్, ప్రియ, నాగార్జున, ఇతర డెయిరీలకు పాడిరైతులు పాలను సరఫరా చేస్తున్నారు. చలితీవ్రత పాల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వేసవిలో 5 లీటర్ల పాలిచ్చే గేదె గత నెల రోజులుగా 2 నుంచి 3 లీటర్ల వరకే ఇస్తున్నాయి. పడిపోతున్న ఉష్ణోగ్రతలతో పాడిగేదెలు తక్కువ పాలు ఇస్తుండడం, పచ్చి గడ్డి దొర్కపోవడం కూడా పాల ఉత్పత్తి పడిపోవడానికి ప్రధాన కారణాలు. పాలు తక్కువగా ఇస్తుండడంతో పోషణభారమైన ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పాడిరైతులు మిగతా పశువులను సైతం విక్రయిస్తున్నారు. చలి తీవ్రతతో పాల దిగుబడి పడిపోయినా మార్కెట్‌లో పాల విక్రయాలు ఏమాత్రం తగ్గలేదు. కలుషిత నీళ్లు, ఫార్మాలిన్, గ్లూకోజ్, గంజి పౌడరు, యూరియా, సోడియం హైడ్రాక్సైడ్, జంతువుల కొవ్వు, కొన్ని రకాల నూనెలతో పాలపొడి కలిపి పాలను కల్తీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో చాలా మంది పాడిరైతులు తమ పశువులకు విక్రయించేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4 లక్షల గేదెలు, 75



వేల ఆవులు ఉన్నాయి. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ సంస్థ, ముల్కనూర్,ప్రియ,నాగార్జున, ఇతర డెయిరీలకు పాడిరైతులు పాలను సరఫరా చేస్తున్నారు. చలితీవ్రత పాల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వేసవిలో 5లీటర్ల పాలిచ్చే గేదె గత నెల రోజులుగా 2నుంచి 3 లీటర్ల వరకే ఇస్తున్నాయి. పడిపోతున్న ఉష్ణోగ్రతలతో పాడిగేదెలు తక్కువ పాలు ఇస్తుండడం,పచ్చి గడ్డి దొర్కపోవడంకృత్రిమంగా తయారు చేసిన మిశ్రమాన్ని అసలు పాలలో కలిపేస్తున్నారు. 50 లీటర్ల మంచి పాలలో దాదాపు 30లీటర్ల కల్తీ పాలు పోస్తున్నారు. నిల్వ,రుచి,వాసన కోసం కలిపే వివిధ రకాల రసాయనాలతో ఇలాంటి పాలు తాగితే అనారోగ్యంతోపాటు శరీరంలో హార్మోన్ల సమతుల్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఈ కల్తీపాలను చిన్న పిల్లలు తాగితే రక్తహీనత సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని పల్మనాలజిస్టు సాయిని నరేందర్ తెలిపారు. పాల కల్తీని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఆహారపు కల్తీని అడ్డుకునే శాఖలో పర్మినెంట్ అధికారి లేకపోవడంతో కల్తీ మాఫియా ఆటలకు చెక్ పడడం లేదు. కరీంనగర్ ఆహార నియంత్రణాధికారి ఇన్‌చార్జి కావడంతో ఎప్పుడొస్తారో.. ఎప్పుడెళ్తారో తెలియని పరిస్థితి.

# పనుల పర్యవేక్షణ నామమాత్రం

**- వేధిస్తున్న ఇంజినీరింగ్ అధికారుల కొరత**

**- కొత్త జిల్లాను పట్టించుకోని ప్రభుత్వం**



గోరంట్ల:రాష్ట్రంలో 2022లో జరిగిన జిల్లాల విభజన నేపథ్యంలో అనంతపురం జిల్లా నుంచి విడిపోయి 32 మండలాలతో నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లాలోని వివిధ శాఖల్లో మండల ఇంజినీరింగ్ అధికారులు కొరత వేధిస్తోంది. ఒక్కో అధికారి నాలుగైదు మండలాల బాధ్యతలను చూస్తుండడంతో పాటు అదనంగా నాడు– నేడు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఎటూ న్యాయం చేయలేని పరిస్థితి కొనసాగుతోంది. తలకు మించిన భారంతో కొట్టుమిట్టాడుతున్నా బయటకు చెప్పుకొంటే ఏ సమస్యలు ఎదురౌతాయోనని మౌనంగా భరిస్తున్నారు. ప్రతి మండలంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, వ్యవసాయశాఖ గోదాముల నిర్మాణాలు, సిమెంటు రహ దారులు, పాఠశాలలు, ఆసుపత్రుల్లో నాడు– నేడు వంటి ఎన్నోరకాల పనులు జరుగుతున్నాయి. ప్రతి మండలానికి తప్పనిసరిగా ఒక్కోశాఖకు ఒక అధికారి ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ జిల్లాలోనే అధికారులు కొరతతో ఉన్నవారితోనే నెట్టుకొస్తున్నారు. జిల్లాలో ఎంతటి క్లిష్ట పరిస్థితి కొనసాగుతుందో ఒకసారి పరిశీలిస్తే.. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో.. మండల పరిషత్తు అభివృద్ధిలో పంచాయతీ రాజ్ (పీఆర్) ఇంజినీరింగ్ విభాగం ఎంతో కీలకం. ప్రతి మండలానికి ఒక ఇంజినీర్ ఉండాలి. అలాంటిది ప్రస్తుతం జిల్లాలోని 32 మండలాలకు కేవలం 14 మందే ఉన్నారు. వారే మిగిలిన 18 మండలాల బాధ్యతలను చూస్తున్నారంటే పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అయిదు మండలాలు కల్గిన మడకశిర నియోజకవర్గంలో అమరాపురం మండలానికి మాత్రమే ఒక ఇంజినీర్ ఉండడంతో ఆయనే మిగిలిన నాలుగు మండలాల బాధ్యతలు చేస్తున్నారు.

పెనుకొండ నియోజకవర్గం లోని అయిదు మండలాలకు ఒకరు, కదిరి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఆరు మండలాలకు ముగ్గురు చొప్పున, ధర్మవరం, హిందూపురం నియోజకవర్గాలో ముగ్గురు ప్రకారం ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నీటిపారుదలశాఖలో.. జిల్లాలోని (ధర్మవరం నియోజకవర్గం మినహా) అయిదు నియోజకవర్గాల్లో 24 సెక్షన్లుండగా 16 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నారు. ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పెనుకొండ నియోజకవర్గంలోని అయిదు మండలాలకు ఇద్దరు ఇంజినీర్లుండగా ఒకరు పెనుకొండ, సోమందేపల్లి మండలాల బాధ్యతలు చేస్తున్నారు. ఇంకో ఇంజినీర్ పరిగి, రొద్దం, గోరంట్ల మండలాల బాధ్యతలతో పాటు పెనుకొండ డివిజన్ డీఈఈ ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. ఈయనకు అదనంగా గోరంట్ల మండల నాడు – నేడు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.

# అద్దె బరకాలకు రూ. 7.90 కోట్లు

## ప్రభుత్వం పంపిణీ చేయక రైతులపై ఆర్థిక భారం



పి.గన్నవరం:నాలుగున్నర సంవత్సరాలుగా వైకాపా ప్రభుత్వం రైతులకు ప్లాస్టిక్ బరకాలు(టార్పా లిన్లు) ఇవ్వకపోవడంతో ఖరీఫ్, రబీ సీజన్లలో వరి మాసూళ్లకు రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. వర్షం కురిసినా, కురవకపోయినా రైతులకు వరిమాసూళ్లు చేసేందుకు ఇవి చాలా అవసరం. పంటకోసినప్పటి నుంచి ధాన్యాన్ని ఆరబెట్టి విక్రయించేవరకు బరకాలు కీలకంగా ఉపయోగపడతాయి. మాసూళ్లకు అనువైన కల్లాలు లేకపోవడంతో బరకాలపైనే ధాన్యం ఆరబెట్టుకుంటున్నారు. ఇక తుపానులు, అధిక వర్షాల సమయంలో వీటికి ఏర్పడే డిమాండు చెప్పనక్కర్లేదు. మిగ్‌జాం తుపాను సమయంలో కురిసిన భారీ వర్షాలకు రైతులు పడిన అవస్థలు అన్నీఇన్నీకావు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.58 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు ఖరీఫ్ వరి సాగు చేశారు. వరి కోతలు నూరుశాతం పూర్తికావచ్చాయి. ఎకరం విస్తీర్ణంలో ధాన్యం మాసూళ్లు కోసం రైతులు బరకాలకు రూ.500 నుంచి రూ.800 వరకు అద్దె చెల్లించారు. ఈ విధంగా చూస్తే కనిష్ఠంగా తీసుకుంటే ఎకరాకు రూ.500 చొప్పున 1.58లక్షల ఎకరాలకు గాను రైతులు బరకాలకు అద్దె కింద రూ.7.90కోట్లు చెల్లించారు. జిల్లాలో స్థానికులు కొందరు బరకాలను అద్దెకు ఇస్తుంటే, ఎక్కువగా గుంటూరు, పల్నాడు ప్రాంతాల నుంచి అత్యధిక మంది వేలాది బరకాలు తీసుకొచ్చి అద్దెకు ఇచ్చారు. నేను మూడు ఎకరాలు భూమిని కౌలుకు చేస్తున్నా. అధిక వర్షాలకు మాసూళ్లు చేసేందుకు నానా ఇబ్బందులు పడ్డాను. అద్దెకు బరకాలు తీసుకొచ్చి ధాన్యాన్ని ఆరబెట్టాను. ఎరానికి రూ.700 చొప్పున మూడు ఎకరాలకు రూ.2,100 అద్దె చెల్లించాను. ప్రతి రైతూ అద్దెబరకాలను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రభుత్వం వీటిని రైతులకు ఉచితంగా అందిస్తే ప్రయోజనంగా ఉంటుంది. ధాన్యం మాసూళ్లు చేసేందుకు బరకాలు ఎంతో అవసరం. నాకు కొన్ని సొంతంగా బరకాలు ఉన్నాయి. సరిపోక మరికొన్ని అద్దెకు తెచ్చుకున్నాను. గత ప్రభుత్వం రైతులకు టార్ఫాలిన్లు ఇచ్చింది. ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. పంట పండిన తరువాత ధాన్యాన్ని ఆరబెట్టాలంటే బరకాలులేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. నా వరకు ఈ ఖరీఫ్‌లో బరకాల అద్దెకు రూ.700లు చెల్లించాను.

## తుపాను లెక్క తేలింది

అనపర్తి :ఆరుగాలం కష్టపడి పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో మిగ్‌జాం తుపాను రైతు కష్టాన్ని కడగండ్ల పాల్జేసింది. దీంతో కోలుకోలేని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. 10,486 హెక్టార్లలో పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ గుర్తించింది. 33 శాతం, అంతకన్నా ఎక్కువ నష్టం జరిగిన ప్రాంతాలనే అధికారులు గుర్తించారు. నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ అందించడానికి రూ.14.8 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పెట్టుబడి రాయితీ కింద హెక్టారు వరికి రూ.17 వేలు, అపరాలు రూ.10 వేలు, మొక్కజొన్న రూ.12,500, పొగాకు రూ.10 వేల చొప్పున అందిస్తారు. ఒక్కొక్క రైతుకు గరిష్ఠంగా రెండు హెక్టార్లకు పెట్టుబడి రాయితీ అందిస్తారని ఆ శాఖ అధికారులు తెలిపారు. ముందుగా మాసూళ్లు జరగడం, నష్టం తక్కువగా ఉండడంతో అనపర్తి, బిక్కవోలు మండలాలను పెట్టుబడి రాయితీకి పరిగణనలోకి తీసుకోలేదు. జిల్లాలో సీతానగరం మండలానికి అత్యధికంగా 3,614.18 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. కోరుకొండ రెండో స్థానం, గోపాలపురం మూడోస్థానంలో ఉన్నాయి. చాగల్లులో తక్కువ నష్టం జరిగింది. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం వరి పండించిన రైతులకు హెక్టారుకు రూ.25 వేల వంతున అందించాలి.

## పాఠశాల స్థలంలో పట్టాల జాతర

# అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం



కదిరి:అధికారం చేతిలో ఉంటే ఆపేదెవరు అన్నట్లుంది వైకాపా నాయకులు తీరు. ఏడేళ్ల కిందట ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలంలో పట్టాలిస్తామంటూ రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండానే సున్నంతో మార్కింగ్ ఇచ్చి సెంటున్నర చొప్పున హద్దురాళ్లు నాటేశారు. మండల సర్వేయర్ వద్ద పనిచేసే ప్రైవేటు వ్యక్తిని ప్రభుత్వ సర్వేయర్‌గా నమ్మిస్తూ స్థలాన్ని కొలతలు వేసి ప్లాట్లుగా మార్చి సెంటు రూ.60 వేలుగా విక్రయిస్తూ సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. కదిరి – రాయచోటి ప్రధాన రహదారిలో కుమ్మరవాండ్లపల్లి పొలంలోని సర్వే నం: 1371–3లో 3.25 ఎకరాల భూమిని ఎస్టీ బాలి కల గురుకుల పాఠశాల నిర్మాణం కోసం కేటాయిస్తూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి 2017 జులైలో అప్పగించారు. ఆ భూమిని ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి స్వాధీనం చేసుకుని మూత్రశాలలు, పాఠశాల భవన సముదాయం నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం రూ.80 లక్షల వరకు ఖర్చు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో రాజకీయ ఒత్తిడి పెరగడం.. దీనికి తోడు నిర్మాణ సామగ్రి ధరలు భారీగా పెరగడంతో గుత్తేదారు పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. దీన్ని అదనుగా చేసుకున్న స్థానిక వైకాపా నాయకులు పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం రద్దు చేసిందంటూ స్థానికులను నమ్మించారు. నిత్యం రెవెన్యూ కార్యాలయంలోని సర్వే విభాగం సిబ్బందితో ఉండే ప్రైవేటు వ్యక్తిని తీసుకెళ్లి సర్వే చేయించారు. వంద మంది వరకు స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇంటి నిర్మాణానికి అనువుగా లేకున్నా.. కదిరి – రాయచోటి ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో భవిష్యత్తులో మంచి ధరల వస్తాయన్న ఆశతో లబ్ధిదారులు డబ్బులు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడు ప్లాట్ల కేటాయింపు, డబ్బులు వసూలులో స్థానికంగా పనిచేసే క్షేత్ర సహాయకుడిని పావులా వాడుతున్నారు. డబ్బులు ఎరగా చూపుతూ ఆయన్ను ముందుంచి వ్యవహారం నడిపిస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఈ తంతు కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు ఇవ్వాల్సిన పట్టాలను ప్రైవేటు వ్యక్తులే ఇచ్చేస్తామని చెప్పడంపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ సిబ్బంది వెనుక ఉండి నడిపిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

# దయనీయ స్థితిలో ప్రకృతి సేద్యం సిబ్బంది

## పట్టించుకోని ప్రభుత్వం, ఉన్నతాధికారులు

చిత్తూరు:ఉద్యోగులకు ఒకటో తేదీ వేతనం అందకుంటే అతలాకుతలమయ్యే నేటి పరిస్థితుల్లో ఏకంగా పదినెలల పాటు జీతం రాకపోతే ఎలా ఉంటుందో అర్థమవుతోంది.. నెలలో వారం పది, 15 రోజుల వరకు సర్దుకుపోతారు.. అలాంటిది వ్యవసాయ శాఖ అనుబంధంగా పనిచేసే ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేసే సిబ్బందికి నెలలపాటు వేతనాలు అందడం లేదు.. అధికారులను అడగలేక.. ఆందోళన చేప ట్టలేక ఈ నెల రాకపోయినా.. వచ్చే నెలయినా వస్తుందన్న నమ్మకంతో అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది.. జిల్లాలో 2023–24లో 39,349 మంది రైతులతో 58,849 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేయించాలనేది లక్ష్యం. ఇప్పటివరకు 32 వేల మంది రైతులచే 29,200 ఎకరాల్లో ప్రకృతి సేద్యాన్ని విస్తరించినట్లు ప్రకృతి సేద్యం పథకం అధికారులు చెబుతున్నారు. పథకంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఐసీఆర్‌పీలు 172 మంది, ఎంసీఏలు ఆరుగురు, యూనిట్ ఇన్‌ఛార్జులు 57 మంది విధులు నిర్వర్తిస్తున్నారు.



క్షేత్రస్థాయి ఉద్యోగులు, సిబ్బంది ప్రతి రైతు వద్దకు వెళ్లి ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించాలి. ఈ క్రమంలో వారికి రవాణా ఖర్చులు అధికమవుతున్నాయి. ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏమీ లేకపోయినా జీతంపైనే ఆధారపడి పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ కష్టతరంగా ఉందని వాపోతున్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఆగ్రహం

**- టిప్పర్‌ను అడ్డగించిన గ్రామస్థులు**



తాడిపత్రి : పెన్నానది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండటంపై తాడిపత్రి మండలం వీరాపురం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక తరలిస్తున్న టిప్పరుతోపాటు పొక్లెయిన్‌ను అడ్డుకున్నారు. నెల రోజుల నుంచి దాదాపు 20 టిప్పర్లతో ఇసుకను తోడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్లలో అధిక లోడు వేసుకుని గ్రామం మీదుగా వెళ్తుండటంతో దుమ్ము, ధూళి ఇళ్లలోకి వస్తోందని, సీసీ రోడ్లు ధ్వంసమవుతున్నాయని వాపోయారు. శనివారం సాయంత్రం ఇసుక అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను అధికారులకు పట్టిస్తే వైకాపా నాయకులు ఫోన్ చేయగానే అన్నింటిని వదిలేశారని వారు ఆరోపించారు. గ్రామ సమీపంలోని పెన్నానదిలో ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేస్తున్నారని, ఇలాగే ఉంటే భవిష్యత్తులో తాగునీటికి అష్టకష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామీణ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డికి సమాచారం ఇవ్వగా ఆయన వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తాడిపత్రి మండలం వీరాపురం గ్రామస్థులు ఇసుక టిప్పర్లను అడ్డుకుని పోలీసులకు పట్టిస్తే ఎటువంటి కేసులు నమోదు చేయకుండా వదిలేయడం సబబు కాదని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక గ్రామీణ పోలీసుస్టేషన్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి నుంచి ఫోన్ రాగానే అధికారులు, పోలీసులను పట్టుకున్న వాహనాలను వదిలేస్తున్నారని జేసీ ఆరోపించారు. ఆదివారం వీరాపురం గ్రామస్థులు ఇసుక టిప్పర్‌ను అడ్డుకుని పోలీసులకు అప్పగించారని, నకిలీ పత్రాలు చూపించడంతో దాన్ని వదిలేశారన్నారు. పోలీసులు ఆ పత్రాలను పరిశీలన చేయకుండా ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. పెన్నానది నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వాహనాలకు గాలి తీస్తామని హెచ్చరించారు. తాడిపత్రి డీఎస్పీ ఎమ్మెల్యే తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఉన్నతాధికారులకు లేఖ రాస్తానని తెలిపారు. ఇసుక అక్రమంగా తరలించే వాహనాలకు గాలి తీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# పగలు పేలుళ్లు..రాత్రి యంత్రాల రొద

## కుప్పం మండలంలోని కంకర పరిశ్రమతో స్థానికుల అవస్థలు



చిత్తూరు: ఎక్కడైనా క్వారీలకు అనుమతిచ్చే ముందు తొలుత స్థానికంగా నివసిస్తున్న ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా? అని అధికార యంత్రాంగం ఆరాతీయాలి. ప్రభుత్వ ఖజానాను నింపుకోవడంకన్నా ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నది ప్రాథమిక సూత్రం. జగన్ ప్రభుత్వానికి మాత్రం ఇవేమీ పట్టడంలేదు. జనాలకు ఎన్ని సమస్యలైనా రానీ తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులకు ఆగమేఘాలపై అనుమతులు ఇవ్వాల్సిందేనని అధికారుల మెడపై కత్తి పెడుతున్నారు. ఒత్తిళ్లకు తలొగ్గిన రెవెన్యూ, గనులశాఖ అధికారులు తవ్వకాలకు పచ్చజెండా ఊపుతున్నారు. దీంతో పచ్చటి పంటలు, పాలు తాగే పిల్లలు ఉలిక్కి పడుతున్నారు. ఇళ్లకు పడుతున్న నెర్రెలు చూసి పెద్దలు గుండెలు బాదు కుంటున్నారు. కుప్పం మండలం వి.మిట్టపల్లి పంచాయతీ తిమ్మాపు రంలో అచ్చంగా ఇటువంటి తంతే జరుగుతోంది. జల్లి పరిశ్రమ (కంకర క్రషర్) ఏర్పాటుతో లీజుదారులకు కాసుల వర్షం కురుస్తుండగా స్థానిక ప్రజలు క్వారీలో జరిపే పేలుళ్లతో హడలిపోతున్నారు. ఈ వ్యవహారం వెనుక కుప్పం నియోజకవర్గంలోని ముఖ్య ప్రజాప్రతినిధి హస్తం ఉందని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. తెదేపా అధినేత చంద్రబాబు కాన్వాయ్ ఆ మార్గంలో వెళుతుండగా మహిళలు ఆయన వాహనాన్ని ఆపిమరీ గోడు వెళ్లబోసుకోవడం చర్చనీయాంశంగా మారింది. బోడిబండ గుట్టలో జల్లి పరిశ్రమ నెలకొల్పేందుకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొందరు ప్రయత్నాలు చేశారు. స్థానికులు అభ్యంతరం తెలపడంతో అప్పట్లో అధికారులు ప్రజల భద్రతకే పెద్దపీట వేసి ప్రతిపాదనలు ఆమోదించలేదు. వైకాపా అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. 2022లో అనుమతుల కోసం యత్నించగా స్థానికులు విషయం తెలిసి తమ ఇబ్బందులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారుకూడా అనుమతులు ఇచ్చేదిలేదని హామీ ఇచ్చారు. అధికార పార్టీలోని కీలక ప్రజాప్రతినిధి పదేపదే ఒత్తిళ్లు తేవడంతో అధికారులు సైతం మెత్తపడ్డారు. ఎట్టకేలకు కొన్నినెలల కిందట అనుమతులు ఇచ్చారు.

# ప్రజాధనం ‘దారి’లో పోసిన పన్నీరు



వరదయ్యపాళెం:మండలంలోని ముస్లింపాళెం రహదారి గుంతలుపడి ఛిద్రంగామారింది. ఈ రోడ్డుకే రూ.14 లక్షలతో గతంలో బిల్లులు చేసుకోవడంపై వివాదం నెలకొంది. వరదయ్యపాళెం పంచాయతీ విజ్ఞానన గర్ నుంచిముస్లింపాళెం వెళ్లే గ్రావెల్ రోడ్డు అడుగడుగునా గుంతలతో దర్శనమిస్తోంది. వర్షాలతో మరింత దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనదారులు గుంతల్లో అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. స్థానిక వైకాపా నాయకుడు

మట్టిచల్లి రూ.14 లక్షల బిల్లులు చేసుకున్నట్లు వెల్లడవడంతో విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఈ నిధులతో సీసీరోడ్డు కొంతవరకైనా నిర్మించి ఉంటే బాగుండేదని అధికారపార్టీ నాయకులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులదుర్వినియో గంపైట్క విచారణకు డిమాండు చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ నాగరాజును వివరణ కోరగా ముస్లింపాళెం రహదారి మరమ్మతులకు గతంతో నిధుల కొరతతో మంజూరు చేయకపోవడంతో ఇటీవలే మంజూరు చేశామన్నారు. పనులు జరిగి రెండేళ్లకు పైగా గడిచినందున రహదారి యథాస్థితికి చేరుకుందన్నారు.

# అసత్య ప్రచారం.. ఆపై అధిక వసూళ్లు

## కైగల్ జలపాతం వద్ద గుత్తేదారుపై పర్యాటకుల ఆగ్రహం

బైరెడ్డిపల్లె,: పర్యాటకులను ఆక్షరించేందుకు పాత చిత్రాలతో అసత్య ప్రచారం చేసి.. జలపాతం అందాలు చూసేందుకు వచ్చిన పర్యాటకుల నుంచి పార్కింగ్ రుసుం దండుకున్న వైనంపై బాధి తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో పేరొందిన కైగల్ జలపాతం సందర్శనకు వచ్చిన పర్యాటకులకు నీటి పరవళ్లు లేక బోసిపోయి కనిపించడంతో అవాక్కయ్యారు.

అక్కడి పార్కింగ్ రుసుం గుత్తేదారులు కొన్ని రోజులుగా జలపాతం నిండుగా ఉన్నట్లు పాత చిత్రాలు, వీడియోలతో సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. ఇదిచూసి నూతన సంవత్సరం రోజున జిల్లా నలుమూలల నుంచి పర్యాటకులు సొంతకార్లు, ద్విచక్రవాహనాలపై తరలివచ్చారు. బైక్‌లకు రూ.100, కార్లకు రూ. 200 చొప్పున పార్కింగ్ రుసుం వసూలు చేశారు. వాహనాలు వదిలి జలపాతం దగ్గరికి వెళ్లిన పర్యాటకులు.. అక్కడి పరిస్థితి చూసి విస్తుబోయారు. సామాజిక



మాధ్యమాల్లో పెట్టిన చిత్రాలకు, వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉండటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జలప్రవాహం లేదని చెబితే ఆలయాలకో.. ఇతర ప్రాంతాలకో వెళ్లేవారమని కొందరు గుత్తేదారుతో వాదనకు దిగారు. జలపాతంలో నీళ్లు ఉన్నా.. లేకున్నా మాకు పార్కింగ్ రుసుం ఇవ్వాల్సిందేనని గుత్తేదార్లు పర్యాటకుల నుంచి ముక్కుపిండి వసూలు చేశారు.

# బుమ్రాకు షాకిచ్చిన ఐసీసీ.. డీమెరిట్ పాయింట్ విధింపు

భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా కు పెద్ షాక్ తగిలింది. ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఐసీసీ నియమావళిని ఉల్లంఘనకు పాల్పడినందుకు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది. రాజీవ్ గాంధీ స్టేడియంలో నాలుగో రోజు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ కొనసాగుతుండగా బుమ్రా ఉద్దేశపూర్వకంగా ఓలీ పోప్‌కు అడ్డు తగిలాడు.

బుమ్రా వేసిన 81వ ఓవర్ పోప్ సింగిల్ తీసేందుకు పరుగందుకున్నాడు. అయితే.. భారత పేసర్ అతడికి అడ్డుగా నిలబడ్డాడు. దాంతో ఇద్దరూ ఢీకొట్టారు. బుమ్రా తీరుతో పోప్ కంగుతిన్నాడు. తన చర్య ద్వారా టీమిండియా పేసర్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని మ్యాచ్ రిఫరీ ఐసీసీకి నివేదించాడు. ఇదే విషయంపై ప్రశ్నించగా బుమ్రా తన తప్పు అంగీకరించాడు. దాంతో, రిఫరీలు అతడికి ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.



తొలి టెస్టులో టీమిండియా అనూహ్యంగా ఓటమిపాలైంది. మొదటి రెండు రోజులు అసలు పోటీలోనే లేని బెన్ స్టోక్స్ సేన సంచలన ఆటతో గెలుపొందింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓలీ పోప్ సూపర్ సెంచరీతో భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అయితే.. బుమ్రా ఓవర్లో రివర్స్ స్వీప్ ఆడబోయి 196 వద్ద బౌల్డ్ అయ్యాడు. అప్పటికి ఇంగ్లండ్ 420 రన్స్ కొట్టింది. బుమ్రా నాలుగు వికెట్లతో రాణించాడు.

అనంతరం 231 పరుగుల ఛేదనలో భారత్ ఆదినుంచి తడబడింది. ఇంగ్లండ్ యువ స్పిన్నర్ టామ్ హర్ట్లే సంచలన బౌలింగ్‌తో టాపార్డర్‌ను దెబ్బకొట్టాడు. మొత్తంగా అతడు ఏడు వికెట్లు తీసి అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. దాంతో, ఇంగ్లండ్‌కు 28 పరుగులతో అద్భుత విజయం సాధించింది. ఇరుజట్ల మధ్య వైజాగ్‌లో ఫిబ్రవరి 2న రెండో టెస్టు జరుగనుంది.

# భారత జట్టుకు పాకిస్థాన్ వీసా..

## 60 ఏండ్లలో ఇదే మొదటిసారి

భారత డేవిస్ కప్ జట్టుకు పాకిస్థాన్ వీసా దొరికింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషనర్ కార్యాలయం శనివారం రోహిత్ రాజ్‌పాల బృందానికి వీసాలు జారీ చేసింది.

దాంతో, దాదాపు 60 ఏండ్ల తర్వాత టీమిండియా దాయాది గడ్డపై కాలుమోపనుంది. ఫిబ్రవరిలో డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్ 1 ప్లే ఆఫ్స్ ఆడేందుకు భారత బృందం పాకిస్థాన్‌కు వెళ్లనుంది. ఇస్లామాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఫిబ్రవరి 3, 4వ తేదీల్లో డైవిస్ కప్ టై మ్యాచ్ జరుగనుంది.

భారత డేవిస్ కప్ జట్టు తొలిసారి 1964లో పాక్‌కు వెళ్లింది. ఆ ఏడాది లాహోర్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 4-0 తో పాక్‌ను చిత్తు చేసింది. 2019లోకజకిస్థాన్ వేదికగా దాయాదులు తలపడిన టై మ్యాచ్‌లోనూ భారత్ 4-0తో విజేతగా నిలిచింది. దాంతో, 2019లో మాదిరిగానే ఈసారి కూడా తటస్థ వేదికపై టై మ్యాచ్ నిర్వహించాలని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యను భారత టెన్నిస్ సమాఖ్య అధికారులు కోరారు.

కానీ, ఐటీఎఫ్ సభ్యులు అందుకు అంగీకరించలేదు. దాంతో, ఈసారి భారత జట్టు టై మ్యాచ్ కోసం పాక్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.




ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న భారత బృందం అక్కడి జింఖానా గ్రౌండ్‌లో ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటోంది. ఈ బృందంలో సభ్యుడైన సీనియర్ ఆటగాడు రోహన్ బోపన్న పాకిస్థాన్‌కు వెళ్లడం లేదు. ఈ స్టార్ ప్లేయర్ 43 ఏండ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.

పాకిస్థాన్ వెళ్లనున్న డేవిస్ కప్ బృందం : రోహిత్ రాజ్‌పాల్(కెప్టెన్), యుకీ భ్రాంబీ, రామ్‌కుమార్ రామనాథన్, ఎన్.శ్రీరాం బాలాజీ, సాకేత్ మైనేని, నికీ కలియండా పూనచ, దిగ్విజయ్ ఎస్డీ ప్రజ్వల్ దేవ్(రిజర్వ్).

# రెండో టెస్టులో ఓపెనర్‌గా గిల్..

తొలి టెస్టులో భారత జట్టు బ్యాటింగ్ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ, ఛతేశ్వర్ పూజారాలు లేని లోటు తెలిసొచ్చింది.

ఈ పరాజయంతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో ఐదో స్థానానికి పడిపోయిన రోహిత్ సేన రెండో టెస్టులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. సిరీస్‌లో కీలకమైన వైజాగ్ టెస్టులో గెలవాలంటే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిందేనని మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ఎక్స్ ఖాతా వేదికగా సూచించాడు.

తొలి రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమైన శుభ్‌మన్ గిల్‌ను మళ్లీ ఓపెనర్‌గా పంపాలని సలహా ఇచ్చాడు. 'రెండో టెస్టులో యశస్వీ జైస్వాల్, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాలి. రోహిత్ శర్మ మూడో స్థానంలో ఆడితే బెటర్. ఎందుకంటే.. గిల్ బ్యాటింగ్ కోసం ఎదురుచూడాల్సిన శ్రమ తప్పుతుంది. పైగా రోహిత్ స్పిన్‌ను బాగా ఆడతాడు. అందుకని మూడో స్థానంలో ఆడడంలో హిట్‌మ్యాన్‌కు పెద్ద ఇబ్బందేమీ ఉండదు' అని జాఫ్ వెల్లడించాడు.

నిరుడు ఓపెనర్‌గా శతకాల మోత మోగించిన గిల్ మూడో స్థానానికి మారాక చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఒక్కటి కూడా అడేలేదు. మూడో స్థానంలో ఐదు టెస్టులు ఆడిన గిల్ కనీసం హాఫ్ సెంచరీ కూడా కొట్టలేదు. దాంతో, 21 టెస్టుల అనుభవం ఉన్న అతడి సగటు 29.52కు పడిపోవడం క్రికెట్ అభిమానులను కలవరపెడుతోంది.



ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో గిల్ వైఫల్యానికి కారణం స్ట్రయిక్ రొటేట్ చేయకపోవడమే అని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

'స్ట్రయిక్ రొటేట్ చేయకపోవడంతోనే గిల్‌పై ఒత్తిడి పెరిగిపోతోంది. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో అతడు భారీ షాట్‌కు ప్రయత్నించి వికెట్ పారేసుకున్నాడు' అని పీటర్సన్ చెప్పాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓలీ పోప్ 196 278 బంతుల్లో 21 ఫోర్లు ఖతర్నాక్ సెంచరీతో ఇంగ్లండ్ జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. అనంతరం అరంగేట్రం స్పిన్నర్ టామ్ హర్ట్లే 7 వికెట్లతో ఇంగ్లండ్‌ను గెలిపించాడు. ఇరుజట్ల మధ్య ఫిబ్రవరి 2న విశాఖపట్టణంలో రెండో టెస్టు జరుగనుంది.

# రెండో టెస్టుకు జడేజా అనుమానమే

ఉప్పల్ స్టేడియంలో జరిగిన తొలి టెస్టులో అనూహ్యంగా కంగుతిన్న భారత జట్టు మరో షాకింగ్ న్యూస్. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రెండు టెస్టుకు దూరం కానున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో రనౌట్‌గా వెనుదిరిగిన జడ్డూ.. తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. పరుగుల వద్ద రనౌట్ అయిన జడేజా ఇబ్బందిపడుతూ నడుస్తూనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాడు. మ్యాచ్ అనంతరం హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌ను జడేజా ఆరోగ్యం గురించి అడుగగా.. 'నేనింకా ఫీజియోతో మాట్లాడలేదు. అతడితో మాట్లాడాక జడేజా ఆడేది? లేనిది? చెప్తాం' అని తెలిపాడు. ఫిబ్రవరి 2న విశాఖపట్టణంలో జరిగే రెండో టెస్టుకు ముందే జడేజా ఆరోగ్యంపై ప్రకటన వచ్చే చాన్స్ ఉంది. ఒకవేళ అతడు మ్యాచ్‌కు దూరమైతే కుల్దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కవచ్చు.ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లండ్ జరిగిన తొలి టెస్టులో జడేజా అద్భుతంగా రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 86 పరుగులతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. అనంతరం బంతితోనూ చెలరేగి మూడు కీలక వికెట్లు తీశాడు. అయితే.. రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో పడిన



జట్టును ఆదుకుంటాడనుకున్న జడ్డూ 2 పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు.బెన్ స్టోక్స్ విసిరిన బంతి నేరుగా వికెట్లును తాకడంతో అతడు నిరాశగా పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత వచ్చిన అశ్విన్(28), శ్రీకర్ భరత్(28)లు పోరాడినా ఓటమిని తప్పించలేకపోయారు. ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హర్ట్లే 7 వికెట్లు తీసి భారత్‌కు ఘోర పరాభవాన్ని అందించాడు. ఈ ఓటమితో రోహిత్ సేన ప్రపంచ టెస్టు చాంపియన్‌సిప్ పట్టికలో ఐదో స్థానానికి పడపోయింది.

# స్కూప్ షాట్ మొనగాడు పోప్..

భారత గడ్డపై ఉప్పల్ స్టేడియంలో వీరోచిత శతకం బాదిన ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్‌పై దిగ్గజాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అశ్విన్, జడేజాలాంటి వరల్డ్ క్లాస్ స్పిన్నర్ల బౌలింగ్‌లో అలవోకగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడిన పోప్.. 4 పరుగుల తేడాతో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. అయితే.. ఈ మ్యాచ్‌లో అతడు స్కూప్ షాట్‌తో అలరించాడు.జడ్డూ బౌలింగ్‌లో ఎడమ మోకాలిపై కూర్చొని స్కూప్ షాట్ ద్వారా వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ మీదుగా బంతిని బౌదరీకి తరలించాడు. దాంతో, 8 ఏండ్ల క్రితం అతడు ఆడిన ఆ షాట్‌ను అభిమానులు గుర్తుచేసుకున్నారు. 2016లో తొలిసారి పోప్ ఆ స్కూప్ షాట్ ఆడాడు.అండర్ -19 మ్యాచ్‌లో భాగంగా 2016లో శ్రీలంకపై పోప్ స్కూప్ షాట్ ఆడాడు. విధ్వంసక ఓపెనర్ తిలకరత్నే దిల్షాన్ కనిపెట్టిన ఆ షాట్‌ను లంకపైనే ఆడి చూపించి అందర్నీ ఫిదా చేశాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ దమిత సిల్వా రౌండ్ ది వికెట్ బౌలింగ్ చేయగా.. పోప్ ఎడమ మోకాలిపై కూర్చొని బంతిని కీపర్ తల మీదుగా కొట్టాడు. అయితే.. అప్పుడు కేవలం మూడు పరుగులే వచ్చాయి. ఆ మ్యాచ్‌లో శ్రీలంక నిర్దేశించిన 300 ఛేదనలో పోప్ 78 బంతుల్లోనే 87 రన్స్ కొట్టాడు. మిగతా బ్యాటర్లు విఫలమవ్వడంతో ఇంగ్లండ్ 50 ఓవర్లకు 276 పరుగులే చేసి ఓటమి పాలైంది.

తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగుతో నిరాశపరిచిన పోప్.. రెండో



ఇన్నింగ్స్‌లో వీరవిహారం చేశాడు. భారత బౌలర్లను ఉతికారేస్తూ 278 బంతుల్లో 21 ఫోర్లతో 196 పరుగులు బాది జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. అయితే.. మరో నాలుగు రన్స్ కొడితే డబుల్ సెంచరీ పూర్తవుతుందనగా.. బుమ్రా బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడబోయి బౌల్డ్ అయ్యాడు. అతడి సంచలన ఇన్నింగ్స్‌కు అరంగేట్రం స్పిన్నర్ టామ్ హర్ట్లే మ్యాజిక్ తోడవ్వడంతో ఇంగ్లండ్ అద్భుత విజయం నమోదు చేసింది. దాంతో ఐదు టెస్టుల సిరీస్‌లో బెన్ స్టోక్స్ సేన 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య ఫిబ్రవరి 2న విశాఖపట్టణంలో రెండో టెస్టు జరుగనుంది.

# టీమిండియాకు పెద్ద షాక్.. డబ్ల్యూటీసీలో ఐదో ర్యాంక్

సొంతగడ్డపై ఉప్పల్ స్టేడియంలో తొలి టెస్టు ఓటమి బాధలో ఉన్న భారత జట్టు పెద్ద షాక్ తగిలింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌సిప్ పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి పడిపోయింది. గత ఐదు టెస్టుల్లో రెండింటిలో మాత్రమే గెలిచిన రోహిత్ సేన 43.33 విజయాల శాతంతో బంగ్లాదేశ్ కంటే వెనకబడిపోయింది. స్వదేశంలో పాకిస్థాన్‌ను వైట్‌వాష్ చేసి.. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ సమం చేసుకున్న ఆస్ట్రేలియా టాప్ ర్యాంక్‌లో ఉంది. దక్షిణాఫ్రికా 50 శాతంతో రెండో స్థానంలో, న్యూజిలాండ్ జట్టు 50 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. కివీస్ గడ్డపై చారిత్రాత్మక విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగో ప్లేస్ దక్కించుకుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌సిప్‌లో తిరుగులేని రికార్డు ఉన్న భారత్.. కొత్త ఏడాదిలో దక్షిణాఫ్రికాపై చిరస్మరణీయ విజయం సాధించి డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. కానీ సొంతగడ్డపై మాత్రం తేలిపోయింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో ఇంగ్లండ్ జరిగిన తొలి టెస్టులో అనూహ్యంగా ఓడిపోయింది.



బజ్ బాల్ ఆటతో చెలరేగిన బెన్ స్టోక్స్ సేనకు బదులివ్వలేక 28 పరుగుల తేడాతో మ్యాచ్ చేజార్చుకుంది. దాంతో, డబ్ల్యూటీసీ పట్టికలో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే.. మిగతా నాలుగు టెస్టుల్లో గెలిస్తే టీమిండియా టాప్‌లోకి దూసుకెళ్లే చాన్స్ ఉంది. అదే జరిగితే ముచ్చటగా మూడోసారి భారత్ ప్రపంచ టెస్టు చాంపియన్‌సిప్ ఫైనల్‌కు దూసుకెళ్తుంది.

# టెన్నిస్ లెజెండ్‌తో తమిళనాడు సీఎం

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్‌ను కలిశాడు. ఈమధ్యే స్టాలిన్ స్పెయిన్‌కు విమానంలో వెళ్లాడు.

అనుకోకుండా అదే ప్లేన్‌లో జకోవిచ్ కూడా ఉన్నాడు. దాంతో, ఒక్కసారిగా ఆశ్చర్యపోయిన స్టాలిన్ వెంటనే వరల్డ్ నంబర్ 1తో మాట కలిపాడు. అనంతరం తమిళనాడు సీఎం.. జకోతో ఫొటో దిగాడు.




జకోవిచ్‌తో దిగిన ఫొటోను స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. ఆకాశంలో ఆశ్చర్యం. స్పెయిన్‌కు విమానంలో వెళ్తుండగా టెన్నిస్ లెజెండ్ జకోవిచ్‌ను కలిశాను అని క్యాప్షన్ రాశాడు. ప్రస్తుతం ఆ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ లో ఓటమి అనంతరం జకో స్వదేశమైన సెర్బియాకు బయలుదేరాడు. ఆ సమయంలోనే అతడు స్టాలిన్‌కు కలిసి ఉంటాడు.

ప్రపంచ టెన్నిస్‌లో దిగ్గజ ఆటగాడైన జకోవిచ్ నిరుడు 24 గ్రాండ్‌స్లామ్స్‌తో చరిత్రతో సృష్టించాడు. అయితే.. ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మాత్రం సెమీస్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో అనూహ్యంగా కంగుతిన్నాడు. పదిసార్లు చాంపియన్ అయిన జకో సెమీస్‌లోనే వైదొలగడం ఇదే మొదటిసారి.

**తండ్రికి తగ్గ తనయుడిగా..**

తమిళనాడు రాజకీయాల్లో కురువృద్ధుడిగా పేరొందిన కరుణానిధి కుమారుడు స్టాలిన్. చెన్నైకి 45వ మేయర్‌గా పనిచేసిన స్టాలిన్.. 2009 నుంచి 2011 మధ్యకాలంలో తమిళనాడు తొలి డిప్యూటీ సీఎంగా సేవలందించారు. 2018లో తండ్రి కరుణానిధి మరణాంతరం స్టాలిన్ 'ద్రవిడ మున్నేట్ర కజగం' పార్టీ అధినేతగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం అభ్యర్థిగా పోటీ చేసిన స్టాలిన్ భారీ మెజార్టీతో గెలిచారు. ఈ మూడేండ్ల పాలనలో తనదైన ముద్రవేసిన స్టాలిన్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు.

# షూటర్ దివ్యాన్ష్‌కు స్వర్ణం..

## వెండితో మెరిసిన సోనమ్

ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ సమాఖ్య వరల్డ్ కప్‌లో భారత యువ స్పిన్నర్ దివ్యాన్ష్ సింగ్ పన్వార్ అదరగొట్టాడు.

రికార్డు స్కోర్‌తో దేశానికి రెండో బంగారు పతకం అందించాడు. ఈజిప్ట్‌లో ఆదివారం జరిగిన ఇంటర్నేషనల్ ఒలింపిక్ సిటీ షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పిస్టల్ ఫైనల్లో దివ్యాన్ష్ రికార్డు స్కోర్ సాధించాడు. మహిళల విభాగంలో సోనమ్ ఉత్తమ్ మస్కర్ వెండి వెలుగులు విరజిమ్మింది.



24 షూట్లలో 21 ఏండ్ల దివ్యాన్ష్ 253.7 స్కోర్‌తో చైనాకు చెందిన షెంగ్ లిహావో రికార్డును బ్రేక్ చేశాడు. దాంతో, షెంగ్ గతంలో 253.3 స్కోర్‌తో రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఇటలీ షూటర్ డానీ సొల్లాజో 1.9 స్కోర్‌తో వెండి పతకం గెలుచుకున్నాడు.

సొల్లాజోతో హోరాహోరీగా సాగిన ఫైనల్లో దివ్యాన్ష్ గురి అస్సలు తప్పలేదు. ఒక్కసారి కూడా అతడు 10 కంటే తక్కువ స్కోర్ చేయలేదు.

నాలుగో, ఆరో ప్రయత్నంలో ఈ యంగ్ షూటర్ ఏకంగా 10.9 స్కోర్ సాధించాడు. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో 632.4 స్కోర్‌తో ప్రపంచ రికార్డు సృష్టించిన దివ్యాన్ష్ టేబుల్ టాపర్‌గా నిలిచాడు. అదే జోరును ఫైనల్లోనూ కనబరిచి గోల్డ్ మెడల్ దక్కించుకున్నాడు.

'గోల్డ్ మెడల్ సాధించడంతో చాలా గర్వంగా ఉంది. చివర్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు పట్టలేనంతో సంతోషంతో ఉన్నా.

ఈ విజయం నాలో అంతులేని ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ ఏడాదంతా జోరు కొనసాగించేందుకు స్ఫూర్తినిచ్చింది' అని ఫైనల్ అనంతరం దివ్యాన్స్ వెల్లడించాడు. ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో భారత షూటర్లు రెండు పసిడి, రజత పతకాలతో పాటు ఒక కాంస్య పతకం గెలిచారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**